మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
27-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 268
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, శుక్రవారం, తిథి : త్రయోదశి ఉ.06.57 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, ఉ:09.24 వరకు, వర్జ్యం: సా.08.28-09.56 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.19 వరకు, రాహుకాలం: మ.10.34-11.59 వరకు

శిర్డీ సాయిబాబాను సందర్శించుకున్న ప్రధాని మోదీ

ముంబయి, అక్టోబర్ 26 : ప్రధాని నరేంద్రమోదీ గురువారం మహారాష్ట్రలో పర్యటించారు. ప్రసిద్ధ శిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దర్శన్ క్యూ కాంప్లెక్స్ ఆరంభించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఉన్నారు. ఈ సందర్భంగా అహ్మద్‌నగర్ జిల్లాలోని నిల్వండే డ్యామ్‌కు ..మిగతా 2లో

ఆగమాగమై ఓట్లు వేయొద్దు

50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేదు

ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోతే పట్టించుకోనోడు..
నన్ను ఛాలెంజ్ చేస్తున్నడు : సీఎం కేసీఆర్
రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్నాం
ఇప్పుడు 3కోట్ల టన్నుల వరి పండుతోంది
చైతన్యవంతులైన నల్గొండ ప్రజలు ధన బేహార్లను తరిమికొట్టాలి
పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవు
ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

మనుగోడు, అక్టోబర్ 26 (మనం న్యూస్):

యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేక పోయిందని సీఎం కేసీఆర్ అన్నారు. నల్గొండ జిల్లా మనుగోడులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ కోసం గొంతు ఎత్తింది ఎవరో.. ఉద్యమ కాలంలో నేతల కాళ్ల దగ్గర కూర్చున్నది ఎవరో గుర్తు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్లో కూడా 24 గంటలు కరెంటు లేదు.. కానీ, తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. తెలంగాణలో 3 కోట్ల టన్నుల వరి పండుతోంది. రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తాం. పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవు. డబ్బు మదంతో పనిచేసే వాళ్లకు బుద్ధి చెప్పాలి. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే శివన్నగూడెం ప్రాజెక్టుకు నీళ్లు ఇస్తాం. మునుగోడు నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తాం. ఉప ఎన్నికలో చూపిన చైతన్యాన్ని మునుగోడు ..మిగతా 2లో

ఇది ధర్మ యుద్ధం

మల్లన్న సాగర్ బాధితులు రోజు కూలీలుగా మారారు
ఇబ్బందులు తప్పవు.. కుట్రలు చేస్తారు
రేషమున్నోడే న్యాయం వైపు ఉంటాడు
ఏమిచ్చినా తీసుకోండి.. కమలానికి ఓటెయ్యండి
గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్

గజ్వేల్ నాకు కొత్త కాదు.. మీతో నాకు 20 ఏళ్ల అనుబంధం ఉంది.. గజ్వేల్‌లో తొలి పౌల్ట్రీ ఫాం ఏర్పాటు చేసి నా జీవితం ప్రారంభించాను.. తెలంగాణ ఉద్యమం తొలినాళ్లలో గజ్వేల్లోనే ఎక్కువగా తిరిగాను.. సొంత ప్రాంతంలో తిరగాలని కేసీఆర్ చెప్తే.. హుజురాబాద్లో ఉద్యమం నడిపాను.. తెలంగాణ ఉద్యమంలో నా పాత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు. నేను గజ్వేల్ వచ్చింది నాకు నియోజకవర్గం లేక కాదు.. 20 సంవత్సరాలు నాతో పని చేయించుకుని నా మెడలు పట్టుకుని బయటికి గెంటేశారు.. 2017లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే 1700 మంది ఉద్యోగాలు తీసేశారు.. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కనికరం కూడా లేదు.. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బ్రహ్మదేవుడు కూడా కాపాడలేడు అని సీఎం కేసీఆర్ అన్నారు.. గజ్వేల్లో ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధం లాంటివి.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం.. బీఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు, కుట్రలు చేసినా గెలిచేది బీజేపీ పార్టీనే.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రానుంది..

- ఈటల రాజేందర్

నాకు జీవితమంటూ ఉంటే కేసీఆర్‌పై పోటీ చేస్తా అని ఆనాడే చెప్పిన.. నేను గజ్వేల్‌కి ఏమిస్తానో తెలియదు కాని నా వల్ల మీ అందరి విలువ పెరిగింది.. నేను కేసీఆర్‌తో పైసల్లో పోటీ పడకపోవచ్చు.. నేను బక్క పలుచని వ్యక్తినే.. గజ్వేల్ ప్రజల అండ, ధర్మం, న్యాయంతో కేసీఆర్‌తో కొట్లాడుతా.. బీజేపీ ప్రభుత్వం వస్తే వందల ఎకరాల భూమి ఉన్న వాళ్లకి, మామిడి తోటలు పెట్టె రైతులకు, ఇన్‌కమ్ టాక్స్ కట్టే వాళ్లకి రైతు బంధు బంద్ చేస్తాం.. రైతు కూలి చనిపోతే మేం 5 లక్షల భీమా ఇస్తాం.. గజ్వేల్‌కి పట్టిన పీడ పోవాలంటే ఓటే మన ఆయుధం

ఈటల రాజేందర్ పిలుపు

వివరాలు.. 3లో

దర్యాప్తు ప్రారంభానికి ముందే చంపేశారు

పోలీసుల తీరుపై రాజ్‌భవన్ మండిపాటు

వివరాలు.. 2లో

పొన్నాల నిర్ణయంపై ఉత్కంఠ

ఢిల్లీకి రండి అంటూ పొన్నాలకు ఫోన్.. ఎన్నికల వేళ ట్విస్ట్!

రాహుల్ గాంధీ ఆఫీసు నుంచి ఫోన్
నాకు ఎవరూ ఫోన్ చేయలేదు
పొన్నాల లక్ష్మయ్య

కామారెడ్డిలో పోటీకి సిద్ధమే

కేసీఆర్, కేటీఆర్‌ను చిత్తుగా ఓడించేందుకు సిద్ధం
ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారు..
నవంబర్ 2 లోగా సంక్షేమ పథకాల చెల్లింపులు విడుదల చేయాలి
సంక్షేమ పథకాల నగదు బదిలీపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాం : రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 26 (మనం న్యూస్): అధిష్ఠానం ఆదేశిస్తే కామారెడ్డిలో పోటీకి సిద్ధమేనని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెల్లడించారు. తానైనా, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అయినా పార్టీ ఆదేశిస్తే కేసీఆర్‌పై పోటీ చేస్తామని తెలిపారు. ఢిల్లీలో ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి మీడియాతో రేవంత్ మాట్లాడారు. 'కేసీఆర్, కేటీఆర్‌ను చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నాం. కొడంగల్ నుంచి పోటీ చేయాలని కేసీఆర్‌ను ఆహ్వానించా. కొడంగల్‌కు పోటీకి కేసీఆర్ రాకపోతే కామారెడ్డిలో పోటీకి నేను సిద్ధం' అని తెలిపారు. ఉమ్మడి ఏపీలో ప్రజలు ఎప్పుడూ హంగ్‌కు అవకాశం ఇవ్వలేదని.. తెలంగాణలోనూ హంగ్ ఎప్పుడూ రాలేదన్నారు. రెండింట మూడో వంతు మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ..మిగతా 2లో

కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఉన్న వ్యతిరేకతను మరోసారి చాటుకుంది
రైతుబంధు ఆపాలని ఎలా ఫిర్యాదు చేస్తారు
కాంగ్రెస్‌పై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 26 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీపై మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంట్ అంటూ కాంగ్రెస్ ఉత్త కరెంట్ చేసిందని ఎద్దేవా చేశారు. అన్నదాతలపై కాంగ్రెస్‌కు కనికరం లేదు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ఘాటు విమర్శలు చేశారు. కాగా, మంత్రి హరీష్ రావు గురువారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో రైతులకు కేవలం ఐదు గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఎన్నికల్లో ..మిగతా 2లో

పార్టీ ఆదేశిస్తే కేసీఆర్‌పై పోటీకి రెడీ

కేసీఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నదే నా ఆశయం
కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. అరగంట పాటు సమావేశం జరిగింది. నేడు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి రాజగోపాల్‌రెడ్డి చేరనున్నారు. మునుగోడు నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన రాజగోపాల్‌రెడ్డి.. పార్టీ ఆదేశిస్తే కేసీఆర్‌పై కూడా పోటీకి రెడీ అన్నారు. బీజేపీకి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన సంగతి ..మిగతా 2లో

మళ్లీ అధికారం మాదే..

వంద సీట్లతో హ్యాట్రిక్ సర్కార్
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, అక్టోబర్ 26 (మనం న్యూస్): తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. వంద సీట్లతో హ్యాట్రిక్ సర్కారు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిజామాబాద్లో మీడియాతో చిచ్‌చాట్‌లో ఆమె పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పథకాల సృష్టికర్త అని.. ఇతర పార్టీల మేనిఫెస్టోను కాపీ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. బీజేపీకి తెలంగాణలో అవకాశమే లేదు. ఆ పార్టీ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది. కోరుట్లలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మపురి ..మిగతా 2లో

శిర్డీ సాయిబాబాను సందర్శించుకున్న ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

జల పూజ చేశారు. ఆ తర్వాత డ్యామ్ ఎడమకాలువను ప్రారంభించారు. 85 కి.మీ. మేర పొడవైన ఈ కాలువ వల్ల 182 గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే 'నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి యోజన'ను ఆవిష్కరించారు. ఈ పథకం వల్ల మహారాష్ట్రలో 86 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వైద్య, రవాణా, ఇంధనం.. ఇలా పలు రంగాలకు సంబంధించి రూ.7,500కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కేటాయింపులు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. మహారాష్ట్ర పర్యటన అనంతరం మోదీ గోవా వెళ్తారు. అక్కడ 37వ జాతీయ క్రీడల్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని గోవా ప్రభుత్వం వెల్లడించింది. గోవా మొదటిసారి జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రీడలు అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకు జరగనున్నాయి.

దర్యాప్తు ప్రారంభానికి ముందే చంపేశారు

చెన్నై, అక్టోబర్ 26 : తమిళనాడు రాజ్‌భవన్ వద్ద పెట్రోల్ బాంబు విసిరిన ఘటన కలకలం రేపిన విషయం విదితమే. చెన్నైలోని రాజ్‌భవన్ ప్రధాన గేటు వద్ద ఓ వ్యక్తి పెట్రోల్ సీసాను విసిరేశాడు. ఈ క్రమంలో ఆ వ్యక్తిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని తమిళనాడులోని రాజ్‌భవన్ ఆక్షేపించింది. రాజ్ భవన్ గురువారం ఈ ఆరోపణ చేసింది. తమిళనాడు రాజ్ భవన్ పోలీసులపై ప్రశ్నలు సంధించింది. ఈ వ్యవహారంలో దర్యాప్తును ప్రారంభానికి ముందే చంపేసినట్లు వ్యాఖ్యానించింది. పోలీసులు దాడిని సాధారణ చర్యగా పేర్కొని, వివరంగా దర్యాప్తు చేయలేదని ఆయన ఆరోపించింది. చెన్నైలోని రాజ్‌భవన్ గేటుపై పెట్రోల్ బాంబు విసిరిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఆ వ్యక్తి కొన్ని నెలల క్రితం నగరంలోని బీజేపీ కార్యాలయం వెలుపల ఇదే పని చేసేందుకు ప్రయత్నించాడు. పోలీసులు దాడిపై రాజ్‌భవన్ ఫిర్యాదును నమోదు చేయలేదు. సుమోటో దాడిని సాధారణ విధ్వంస చర్యగా పలచబరిచారు. తొందరపడి నిందితుడిని అరెస్టు చేసి (అతన్ని) అర్ధరాత్రి మేజిస్ట్రేట్ను మేల్కొలిపి (అతన్ని) జైలుకు తరలించారు. దీంతో ఈ దాడి వెనుక ఎవరున్నారనేది బహిర్గతం చేసే సమగ్ర దర్యాప్తును అడ్డుకున్నట్లయ్యింది. నిష్పాక్షిత దర్యాప్తును ప్రారంభానికి ముందే చంపేశారు' అని రాజ్‌భవన్ ఎక్స్లో పోస్ట్ చేసింది. అయితే అక్కడికక్కడే ఉన్న పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాజ్‌భవన్ ఫిర్యాదు రాత్రి 11 గంటల ప్రాంతంలో మాత్రమే అందిందని, అందులో పేర్కొన్న వివరాలను కూడా విచారణలో తీసుకుంటామని వారు చెబుతున్నారు. డీఎంకే అధికార మంత్రి ఎస్ రేగుపతి ఘటనను ఖండిస్తూ ఎలాంటి భద్రతా లోపం లేదని స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌కు మంచి రక్షణ ఉంది. దర్యాప్తు జరుగుతోంది, భద్రతా లోపం లేదని మంత్రి కొట్టిపారేశారు. గత ఏడాది చెన్నైలోని బీజేపీ కార్యాలయం బయట పెట్రోల్ బాంబు విసిరిన కేసులో అరెస్టయిన వినోద్ ఎనిమిది నెలల పాటు జైలులో ఉన్నాడు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఇలా చేసి ఉంటారా అని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. గవర్నర్‌పై రాజ్‌భవన్‌లో డీఎంకె నేతలు, మిత్రపక్షాలు అసభ్యంగా ప్రవర్తిస్తున్నాయంటూ రాజ్‌భవన్ చేసిన ఆరోపణలపై రేగుపతి స్పందిస్తూ.. 'గవర్నర్ ఆరోపణలపై ప్రజలకు అర్థమయ్యేలా మాత్రమే స్పందించాం. ఆయనపై మేమెప్పుడూ ద్వేషం పెంచుకోలేదు. తమిళనాడు అంతటా ద్వేషాన్ని వ్యాపింపజేసేది గవర్నర్ అని ఆయన అన్నారు.

పొన్నాల నిర్ణయంపై ఉత్కంఠ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈరోజు ఒక పార్టీలో ఉన్న నేతల మరుసటి రోజు ఏ పార్టీలో చేరుతున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి తరుణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల బీఆర్ఎస్లో చేరిన పొన్నాల లక్ష్మయ్యకు రాహుల్ గాంధీ ఆఫీసు నుంచి ఫోన్ రావడం పొలిటికల్‌గా హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆఫీసు నుంచి పొన్నాల లక్ష్మయ్యకు గురువారం ఫోన్ కాల్ వెళ్లింది. ఈ సందర్భంగా పొన్నాల తిరిగి కాంగ్రెస్‌లో చేరాలనే ప్రతిపాదనను ఆయన ముందు ఉంచినట్టు సమాచారం. అలాగే, ఢిల్లీకి వచ్చి రాహుల్ గాంధీని కలవాలని రాహుల్ టీమ్ ఆయనను కోరింది. ఈ నేపథ్యంలో పొన్నాల నిర్ణయంపై ఉత్కంఠ చోటుచేసుకుంది.

మరోవైపు.. ఫోన్ కాల్‌పై పొన్నాల లక్ష్మయ్య స్పందించారు. ఈ సందర్భంగా పొన్నాల మాట్లాడుతూ.. నాకు ఎవరూ ఫోన్ చేయలేదు. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాను. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ సేవ చేసిన పార్టీలో అనేక అవమానాలు భరించి.. నేను ఓ రాజకీయ నిర్ణయం తీసుకున్నాను. బీసీలను చీడ పురుగులు చూసినట్టు రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉంది. ఇలాంటి చిల్లర ప్రచారాలకు ప్రభావితం అయ్యే వ్యక్తిని కాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా.. సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరారు. జనగామలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. పొన్నాలకు కండువా కప్పి సీఎం కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం, పొన్నాల మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో ఉండి అవమానానికి గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. 45ఏళ్లు కష్టపడినా తనకుఫలితం దక్కలేదన్నారు. ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే సమగ్ర కుటుంబ సర్వే చేయించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ అణగారిన వర్గాలను పైకి తీసుకురావడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జనగామ ప్రాంతంలో 80వేల పాల ఉత్పత్తి జరుగుతుందని, వారికి ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని కోరారు. బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఆగమాగమై ఓట్లు వేయొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు మళ్లీ చూపాలి. చైతన్యవంతులైన నల్గొండ ప్రజలు ధన బేహార్లను తరిమికొట్టాలి అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. గతంలో ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోతే పట్టించుకోనోడు.. నేడు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారంటూ సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గతంలో మునుగోడులో ఉప ఎన్నిక జరిగితే మీరు తీర్పునిచ్చారు. ఆ సందర్భంగా పార్టీ తరపున, ప్రభుత్వం తరపున ఏవైతే హామీలు ఇచ్చామో అవి నెరవేర్చడం జరిగింది. దాదాపు 95శాతం పనులు చేశాం. చండూరు రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేశాం. వందపడకల హాస్పిటల్ నిర్మాణమవుతుంది. మిగతా పనులన్నీ మీ కండ్ల ముందుట ఉన్నాయ్' అని తెలిపారు. 'ఎన్నికలు వచ్చినప్పుడు నేను మీమ్మల్ని కోరేది ఒక్కటే. గత ఎన్నికల్లోనూ కోరాను.. ఈ సారి కూడా కోరేది ఏంటంటే.. ఆగమాగమై ఓట్లు వేయొద్దు. ఎవరో ఏదో చెబితే క్యారీ ఫార్వర్డ్ అయిపోవద్దు. మనంగా ఆలోచించి స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి. మునుగోడు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అంతకుముందున్న కాంగ్రెస్ 50-60 సంవత్సరాలు పరిపాలించినా ఇక్కడ నడుములు వంగిపోయేదాకా.. చచ్చిపోయేదాక చూశారే తప్పా ఫ్లోరైడ్ నివారణ కోసం కృషి చేయలేదు. అటల్ బిహారి వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. ఇక్కడి ఉద్యమకారులు స్వామి అనే పిల్లవాడిని ప్రధాని టేబుల్‌పై పడుకొబెట్టినా.. దానికి నివారణ దొరకలేదు. కానీ బీఆర్ఎస్ పార్టీ వచ్చాకనే ఫ్లోరైడ్ నీళ్ల గోస ఏ విధంగా పోయిందో మీ అందరికీ తెలుసు. అనేక కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో చూస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ లేరు. పిడికెడు మందిమే ఉన్నాం. ప్రభాకర్‌రెడ్డి ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఉద్యమంలో ఉన్నారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమంలో నా వెంట ఉన్నారు. మడమ తిప్పకుండా పోరాటం చేస్తున్నారు. ఆ నాడు ఎక్కడెక్కడున్నోళ్లు.. ఎవల బూట్లు మూసినోళ్లు.. ఇవాళ ఛాలెంజ్‌లు చేస్తున్నారు' అన్నారు.

వారికి బుద్ధి చెప్పాలి..

గవర్నమెంట్ వచ్చి పదేళ్లయిన ఈ సందర్భంలో.. ఎన్నికలు వస్తే 24 ఏళ్ల కిందట పత్తాలేని నాడు.. గొడగొడ ఏడ్చిన నాడు.. పంటలు ఎండిపోయిన నాడు.. ఫ్లోరైడ్‌తో నడుములు వంగిపోయిన నాడు.. పట్టించుకోనోడు.. వాళ్లు ఎక్కడక్కడున్నారో మీకు తెలుసు. ఈ రోజు నన్ను ఛాలెంజ్ చేస్తున్నారు. మీ అందరినీ నేను కోరేది ఒక్కటే. తెలంగాణ ఉద్యమంలో ఎవరు మనతో ఉన్నరు.. ఎవరు లేరో మీకు తెలుసు.. మీరు కళ్లారా చూశారు. అందువల్ల రాజకీయాల్లో ఎవరైతే పనికి మాలిన వాళ్లు ఉంటరో.. డబ్బు మదంతో పని చేసేవారుంటారో.. వాళ్లకు బుద్ధి చెప్పకపోతే ప్రజలు గెలువరు.. ప్రజలు ఓడిపోతరని మనవి చేస్తున్నానన్నారు.

వలసల వనపర్తిని.. వరి పంటల వనపర్తి చేసిన మొనగాడెవరు?

వనపర్తి, అక్టోబర్ 26 (మనం న్యూస్): తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలు గుర్తించాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. వనపర్తిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కొందరు కాంగ్రెస్ నేతలు అక్కడికిరా.. ఇక్కడికి రా.. అంటున్నారు. 119 నియోజకవర్గాల్లో కేసీఆర్‌లు ఉన్నారు.. వారితో తలపడాలి. ఉన్న తెలంగాణ ఊడగొట్టిందెవరు? తెలంగాణ కోసం కొట్లాడిందెవరో ప్రజలు ఆలోచించాలి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే వనపర్తిలో లక్ష ఎకరాలకు నీరు అందుతోంది. వలసల వనపర్తిని.. వరి పంటల వనపర్తిగా చేసిన మొనగాడెవరు? ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలో ఎంతో మంది మంత్రులుగా పని చేశారు.. కానీ, ఒక్క వైద్య కళాశాల కూడా తీసుకురాలేకపోయారు. మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి పట్టుబట్టి.. అయిదు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. ముస్లింలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగానే చూసింది. వారి అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. తెలంగాణ గురుకులాల్లో ఇవాళ వజ్రాల్లాంటి విద్యార్థులు తయారవుతున్నారు. ఓట్ల కోసం

అబద్ధాలు చెప్పం. మళ్లీ గెలిస్తే.. పింఛన్లను దశలవారీగా రూ.5వేలకు పెంచుతాం. రైతులకు ఏ ప్రభుత్వమైనా డబ్బులు ఎదురిచ్చిందా? ఎన్ని మోటార్లు పెట్టారని ఇవాళ రైతులను ఎవరైనా అడుగుతున్నారా? రైతులు కట్టాల్సిన కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. రైతుల భూమిపై వారికే అధికారం కట్టబెట్టాం. వారిపై వీఆర్వో, ఆర్ఐ, ఎమ్మార్వో పెత్తనం లేకుండా చేశాం. వనపర్తి గొప్ప పట్టణంగా వెలుగొందుతుంది అని సీఎం కేసీఆర్ అన్నారు.

కామారెడ్డిలో పోటీకి సిద్ధమే

(మొదటిపేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారు..

ఎన్నికల నియమావళిని బీఆర్ఎస్ నేతలు ఉల్లంఘిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. నియమావళి ఉల్లంఘనపై కేంద్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. 'సంక్షేమ పథకాల నగదు బదిలీపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశాం. పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని కోరాం. నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేశాం. విశ్రాంత అధికారులకు పదవులు ఇచ్చి ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేందుకు ప్రైవేటు ఆర్మీలా వాడుతున్నారు. విశ్రాంత అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరాం. విశ్రాంత అధికారులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ జీతభత్యాలతో ప్రైవేటు ఆర్మీని నియమించారు. కొత్త ఆర్మీతో కాంగ్రెస్ నేతలపై దాడులు చేయించి కేసులు పెడుతున్నారు. కీలకమైన శాఖలను కొందరు ఐఏఎస్లు 7-8 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. జయేశ్ రంజన్, అర్వింద్ కుమార్, సోమేశ్ కుమార్ కీలక శాఖలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్‌కు ఎన్నికల నిధులు ఇవ్వాలని వ్యాపారులపై ఒత్తిడి తెస్తున్నారు' అని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్..

బీఆర్ఎస్ మంత్రి కేటీఆర్ గురువారం ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రైతు బంధు నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది.. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని, అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేటీఆర్ తీవ్రంగా దుయ్యబట్టారు. అయితే, ఈ పోస్ట్‌పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మంత్రి కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆడలేక మద్దెల ఓడు అంటున్నావా డ్రామారావు.. నీకు రైతులపై ప్రేముంటే నవంబర్ 2 లోపు రైతుబంధు డబ్బులు ఇవ్వు, నీకు వృద్ధులపై శ్రద్ధ ఉంటే నవంబర్ 2 లోపు ఫించన్ ఇయ్యి, నీకు ఉద్యోగులపై బాధ్యత ఉంటే నవంబర్ 2 లోపు అందరు ఉద్యోగులకు జీతాలు ఇవ్వు, బుధవారం మేం ఎలక్షన్ కమిషన్‌కు చెప్పింది ఇదే, నీలాంటి వాడిని చూసే.. 'నిజం చెప్పులు తొడుక్కునే లోపు.. అబద్ధం ఊరంతా తిరిగొస్తుంది' అనే సామెత పుట్టింది అని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. డ్రామాలు ఆపి.. నవంబర్ 2 లోపు లబ్ధిదారులకు నిధులు ఇవ్వు.. లేదంటే కాంగ్రెస్ వచ్చి పెంచిన మొత్తంతో కలిపి ఇస్తుంది అని ఆయన పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలకు ముందే నగదు బదిలీ కార్యక్రమాలు పూర్తిచేయాలని ఈసీని కోరామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు.

త్రిపుర గవర్నర్‌గా నల్లు ప్రమాణ స్వీకారం

అగర్తలా, అక్టోబర్ 26: త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనా రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరిం చారు. గురువారం అగర్తలాలో త్రిపుర హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేశ్ కుమార్ సిం గ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన గవర్నర్‌కు సాయుధ దళాలు గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రముఖులను ముఖ్యమంత్రి కొత్తగవర్నర్ కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కార్యాలయ అధికారులు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. గవర్నర్ దంపతులు బుధవారం అగర్తలా చేరుకోగానే వారిని ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, అతని మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అక్కడ కొత్త గవర్నర్‌గా గార్డు-ఆఫ్-హానర్ నిర్వహించారు. అనంతరం తన నియామకంపై రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హోం మంత్రి అమిత్షాకు నల్లు ఇంద్రసేనా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విమానాశ్రయం నుండి గవర్నర్ దంపతులు రాజ్ భవన్‌కు చేరుకుని గురువారం ఉదయం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం చేశారు. అనంతరం రాజభవన్‌లో ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, సీనియర్ అధికారులతో నల్లు ఇంద్రసేనా రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. ఈసందర్భంగా గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, సాధారణ పౌరులు సైతం సాధికారత సాధించేలా అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అనేకమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు గవర్నర్ కు అభినందనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అభిమానులు పూల దండలతో సత్కరించారు . రాజభవన్ లో గవర్నర్ దంపతులు ఎట్- హోం హై-టీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎ మాణిక్ సాహతో పాటు, మంత్రులు, అధికారులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్..

చేవెళ్ల, అక్టోబర్ 26 (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి మీతో కలిసి పని చేసే అవకాశం ఇచ్చినందుకు మరియు నన్ను మీ కుటుంబంలో ఒక్కడిగా ఆదరించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లేఖలో పేర్కొన్నారు. కానీ, గత పది సంవత్సరాల నుంచి నాకు పార్టీలోఎలాంటి ప్రాధాన్యత లేకపోయినప్పటికీ మీ మీద గౌరవంతో ఒక కార్యకర్తగా నేను పార్టీలో కొనసాగుతూ వచ్చాను.. కానీ మీరు చేవెళ్ల అసెంబ్లీ అభ్యర్థి ఎన్నిక చేయడం పట్ల తీసుకున్నటువంటి నిర్ణయం నాకు చాలా బాధ కలిగించింది.. నేను చేవెళ్ల నియోజకవర్గం ప్రజల కోసం వాళ్ళ కోరిక మేరకు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయదలచుకు న్నాను.. కావున పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని అనే విషయాన్ని మీకు తెలియజేసుకుంటున్నాను అంటూ ఆయన చెప్పుకొచ్చారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి కేఎస్ రత్నం రాజీమానా చేయడంతో చేవెళ్ల నియోజకవర్గంలో భారీ రాజకీయ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా సాగే ఛాన్స్ కనిపిస్తుంది. తాజాగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం కమలం గూటికి చేరుతున్నారు.. ఆయనకు చేవెళ్ల టికెట్ కూడా దాదాపు ఖారారైందని తెలుస్తుంది. ఇక, నేడు ఆయన బీజేపీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం. దీంతో బీజేపీకి సైతం ఇక్కడ బలమైన అభ్యర్థి దొరకినట్లేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇన్నాళ్ల ఇక్కడ బీజేపీ నుంచి పోటీ చేసిన వారిలో ప్రభావం చూపే నేతలు లేకపోవడంతో పార్టీలో మార్పు కనిపించలేదు.. ఇక, మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన రత్నం నియోజకవర్గ ప్రజలకు తెలిసిన వ్యక్తి.. సొంత కేడర్ ఉండటంతో ఈసారి హోరాహోరీ పోరు తప్పదని ఓటర్లు పేర్కొంటున్నారు. ఇక, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా కేఎస్ రత్నం చేసిన సేవలు బీజేపీకి కలిసొస్తాయని కమలం పార్టీ భావిస్తోంది. అయితే, అధికార పార్టీలోనే కొనసాగిన రత్నం తనకు టికెట్ రాకపోవడంతో పార్టీలోని తన మద్దతుదారులతో టికెట్ ఇవ్వాలని అధిష్టానంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేశాడు.. కానీ, బీఆర్ఎస్ సిట్టింగులకే సీట్లు ఇవ్వడంతో మరోసారి కాలే యాదయ్యకు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చింది. దీంతో కాలె యాదయ్యను ఓడించి తీరుతామని కేఎస్ రత్నం బహిరంగంగానే పలుసార్లు ప్రకటించారు. తాజాగా ఆయన కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా.. తప్పకుండా ఈ సారి చేవెళ్ల నుంచి పోటీలో ఉంటానని చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాకపోవడంతో ఆయన బీజేపీ వైపు మొగ్గు చూపించారు. ఈ పరిణామం బీఆర్ఎస్కు భారీ షాక్ తగిలింది. అధికార పార్టీకి చెందిన నేతలు ఆయనతో పాటే బీజేపీలోకి వెళ్లే అవకాశం ఉండటంతో గులాబీకి ఇబ్బంది తప్పదని పొలిటికల్ సర్కిల్ లో టాక్ నడుస్తోంది.

నేడు వరంగల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..

వరంగల్, నేడు వరంగల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు పెట్టినట్లు నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. నేడు వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పర్యటన సందర్భంగా భారీ వాహనాలకు పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వరంగల్లోని బట్టుపల్లి, కడిపికొండ మార్గంలో ఎస్ఆర్ స్కూల్ రోడ్డులో భారీ వాహనాలకు ట్రక్కులు కడిపికొండ ఫ్లైఓవర్ మీదుగా అనుమతించబడవు అని తెలిపారు. కాబట్టి హైదరాబాద్ నుంచి వరంగల్, ఖమ్మం నుంచి వచ్చే భారీ వాహనాలు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర గల ఓఆర్ఆర్ మీదుగా, ఎనుమాముల మార్కెట్, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్రోడ్డు మీదుగా ఖమ్మంకు వెళ్ళ వలసి ఉంటుంది అని పోలీసులు వెల్లడించారు. అదే విధంగా ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్ల వలసిన భారీ వాహనాలు నాయుడు పంపు నుంచి పోర్టు రోడ్డు, తెలంగాణ జంక్షన్, ఎనుమాముల మార్కెట్ నుంచి ఫ్లైఓవర్ మీదుగా హైదరాబాద్ కు వెళ్ళ వలసి ఉంటుంది అని వరంగల్ పోలీసులు వెల్లడించారు. సీఎం కేసీఆర్ మీటింగ్ జరిగే ప్రదేశంలో ఎలాంటి ట్రాఫిక్

అంతరాయం కలగకుండా ఉండేందుకు గానూ.. ట్రై సీటి పరిధిలో భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా తేదీ: 27-10-2023 మధ్యాహ్నం 12.00 నుంచి సాయంత్రం 06.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కోనసాగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

పార్టీ ఆదేశిస్తే కేసీఆర్‌పై పోటీకి రెడీ

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. 'కేసీఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం. మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నాను. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతోంది' అని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచే కాంగ్రెస్ అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం దాదాపుగా ఖరారు చేసింది. కమ్యూనిస్టులకు వదిలేసిన స్థానాలు, కొత్తగా నేతల చేరిక ఉండే సీట్లు, పోటీ ఎక్కువగా ఉన్న కొన్ని స్థానాలు మినహా 50కిపైగా అభ్యర్థుల పేర్లతో మలి జాబితాను సిద్ధం చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశంలో ఆమోదించిన ఈ జాబితాను ఏ క్షణమైనా విడుదల చేసే అవకాశం ఉందని పీసీసీ వర్గాలు చెప్తున్నాయి.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలి

రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసన

బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 26 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తోన్న రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించాలన్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. 'రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసన తెలపాలి. రైతులను ఇబ్బంది పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అక్కసుతో రైతుబంధు ఆపేందుకు యత్న

రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా దాసరి సంఘం ఏకగ్రీవ తీర్మానం

మిరుదొడ్డి, అక్టోబర్ 26, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తు న్నాయని దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీ పూర్ గ్రామంలో పర్యటించారు. ఖాజీపూర్ గ్రామ దాసరి సంఘం స భ్యులు ఈసారి వేసే ప్రతి ఓటు కొత్త ప్రభాకర్‌రెడ్డికే వేస్తామని ఏకగ్రీ వ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసరి సంఘం సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో దు బ్బాక నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి జరిగిందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని మ రింత అభివృద్ధి చేసుకునేందుకు మేము కారు గుర్తుకు ఓటేస్తామని తె లిపారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాటలు అవాస్త వమన్నారు. ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేసే పార్టీ బిఆర్ ఎస్ పార్టీ అని, కాబట్టి తాము బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తామ ని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రా మ తెరాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుంచనకోటలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

చేర్యాల, అక్టోబర్ 26, (మనం న్యూస్) : చేర్యాల మండలంలో ని సుంచనకోట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ ఆఫీసర్ తాన్య సంఘమా పాల్గొని మాట్లాడారు. రద్దు చేసిన రూ.2 వేల నోట్లు ఇంకా ఎవరి దగ్గరైనా ఉంటే వాటిని హైదరాబాద్ ఆర్‌బిఐ కార్యాలయంలో మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా సిద్దిపే ట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ మాట్లాడుతూ తీసుకున్న లో న్ సరైన సమయంలో కట్టడం ద్వారా భవిష్యత్తులో ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలకు ఏటియం కార్డు ఇచ్చి వా టి సమాచారం ప్రైవేటు యాప్‌లో దాచి ఉంచడం ద్వారా నష్టపోయే ప్రమాదం ఉందని, ఎవరికైనా పై చదువుల కోసం ఆర్థిక అవసరాల కు లోన్ కావాలంటే ఆర్‌బిఐ అనుమతి పొందిన బ్యాంకు నుండి త ప్ప ఇతర లోన్ యాప్‌ల నుండి తీసుకొని నష్టపోవద్దని సూచించారు. చేర్యాల డబ్ల్యూ డిసిసి బ్యాంకు మేనేజర్ నందిని మాట్లాడుతూ బ్యాంకు కేవలం లోన్ కోసమే కాకుండా అన్ని రకాల సేవలు అందిం చేందుకు ఉందని, ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆరోగ్య లేక జీవిత భీమా పాలసీ కలిగి ఉండాలని, దీని ద్వారా కుటుంబం రోడ్డుపాలు కాకుం డా ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడిసిసి బ్యాంకు నోడల్ మేనేజర్, బ్యాంకు సిబ్బంది దయాకర్, చేర్యాల కో ఆర్డినేటర్‌పోతుగంటికరుణాకర్,సాయికుమార్‌గ్రామస్తులుపాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి... ఆరుగురి అరెస్ట్

- నగదు, మోటార్ సైకిళ్లు, కార్లు, ఫోన్‌లు స్వాధీనం

కొండపాక, అక్టోబర్ 26, (మనం న్యూస్) : కుకునూరుపల్లి పోలీ స్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఎస్ఐ పుష్పరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఆకస్మిక దాడి చేశారు. కొడకండ్ల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆ డుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేయ గా పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 54, 835లను, రెండు మోటార్ సైకిళ్లు, రెండు కార్లు, ఆరు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పేకాట ఆడుతున్న వారంతా కొడ కండ్ల, గజ్వేల్ ప్రాంతాలకు చెందిన వారని తెలిపారు. ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఫామ్‌హౌజ్‌లలో, ఇళ్లలో లేదా బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదం, మరే ఇతర చట్ట వ్యతిరేక కా ర్యక్రమాలు ఎవరైనా నిర్వహించినట్లు తెలిస్తే డయల్ 100 లేదా సిద్ది పేట పోలీస్ కమీషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 67100 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. పేకాట, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇది ధర్మ యుద్ధం

- మల్లన్న సాగర్ బాధితులు రోజు కూలీలుగా మారారు
- ఇబ్బందులు తప్పవు.... కుట్రలు చేస్తారు
- రేషమున్నోడే న్యాయం వైపు ఉంటాడు
- ఏమిచ్చినా తీసుకోండి...కమలానికి ఓటెయ్యండి
- గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్



గజ్వేల్/జగదేవ్‌పూర్, అక్టోబర్ 26 (మనం న్యూస్): డబ్బుల కట్ట లు దిగుతాయి.. మద్యం ఏరులై పారుతుంది.. నేను వాటినివ్వలేను.. జ రిగేది మాత్రం ధర్మయుద్ధమేనని గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేంద ర్ అన్నారు. అపనిందలు మోపి పార్టీ నుండి గెంటేసినా ఆత్మగౌరవం క లిగిన హుజురాబాద్ బిడ్డను డబ్బుల వైపు నిలబడకుండా ఆత్మగౌరవం వైపు నిలబడ్డానని, రేపు ఇక్కడా అదే జరగబోతుందన్నారు. మొట్టమొ దటి సారిగా గజ్వేల్‌కు వస్తున్నానంటేనే ఎక్కడికక్కడ దావత్‌లు పెట్టిర్రు.. పైసలు పంచిర్రు.. రేపటి నుంచి కాషాయం కండువా ఉన్న వారిముందే పక్కోళ్లకు వేలకు వేలు పంచుతారు.. కండువున్నోళ్లను ఇబ్బంది పెడుతా రు.. అన్నింటికీ ఓపిక పడితేనే, గట్టిగా నిలబడితేనే ధర్మం గెలుస్తుంద న్నారు. హుజురాబాద్ ఎన్నికల్లోనే చెప్పా.. శిఖండితో యుద్ధం చేయ.. వీరుడితో యుద్ధం చేస్తానని.. అన్నమాట ప్రకారమే గజ్వేల్‌కు వచ్చా.. దీ వించాల్సిన బాధ్యత మీదే.. అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ బీజేపి అభ్య ర్థిగా ప్రకటించిన అనంతరం తొలిసారిగా గజ్వేల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నుండి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు మాందాడి జశ్వంత్‌రెడ్డిల తోపాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజే పి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడు తూ గ్రామాల్లో గుడుంబా బంద్ అయింది. కేసీఆర్ లిక్కర్ మాత్రం ఏరు లై పారుతోంది. అర్ధరాత్రి కడుపునొస్తే టాబ్‌లెట్ దొరకదేమో కానీ, కుతి కొట్టుకుంటే చాలు కోటర్లకు కోటర్లు లిక్కర్ దొరుకుతుందన్నారు. నీళ్లు తేవాలి.. పంటలు పండించాలి.. అది ప్రభుత్వ బాధ్యత. దాన్నేమీ కాద నను.. కానీ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములిచ్చిన వారిని అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత లేదా అని అడుగుతున్నాం. మల్లన్న సాగర్‌లో ఇళ్లు కోల్పోయి, భూములు కోల్పోయి వచ్చిన వారంతా ఎలా ఉన్నారని ఒక్కసారి ఆలోచించావా..? కేసీఆర్ ..? అంటూ తమదైన శైలిలో విమర్శ లు చేశారు. ప్రాజెక్టులకు భూములిచ్చిన రైతులు రోజు కూలీలుగా మా రుతారా..! సిగ్గు సిగ్గు..!! అన్నారు. రేషమున్నోడు ముమ్మాటికి న్యాయం వైపే నిలబడుతాడు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి ఇప్ప టి వరకు ప్రతి సందర్భంలో న్యాయం వైపే నిలబడ్డా. 20 ఏళ్లు పని చే యించుకొని బదనాం చేస్తే అవమానాన్ని భరించలేక బయటకు వచ్చా. పార్టీ బి ఫామ్ కేసీఆర్ ఇవ్వచ్చుగాక.. ప్రజల ఆశీర్వాదమే తనను ప్రతి సారి దీవించిందన్నారు. బి ఫామ్ ఇస్తేనే గెలిస్తే మరి ప్రతి ఒక్కరు ఎం దుకు గెలవడం లేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె అయినా, ఆర్టీసి ఉద్యోగుల సమ్మె అయినా వారి వెంట నిలబడ్డా. ఒకనాడు ఆర్టీసి కార్మి కులు సమ్మె చేస్తున్న ఉద్యోగ నాయకులు కాపాడమని వేడుకున్నా కనిక రించలే.. నేడు ప్రభుత్వ ఉద్యోగుల్లా మార్చామంటూ చెబుతున్నావంటే నాడు అణగదొక్కి నేడు అందలమెక్కించావంటే ఓట్ల రాజకీయం కాక ఇంకేంటన్నారు. గజ్వేల్ నాకు కొత్త కాదు, 1992లో వర్గల్ నుండే నా వ్యాపారాన్ని మొదలు పెట్టా.. ఇక్కడున్న ప్రతి ఒక్కరు నాకు ఆత్మీయులే. అందరితో అనుబంధముందన్నారు. తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వను.. అని అహంకారంతో మాట్లాడిన మాటలకు ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో గంటపాటు ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించేలా మాట్లాడిన ఆ మాటలే తన కు మధుర క్షణాలు, తీపి జ్ఞాపకాలు అన్నారు. హుజురాబాద్‌లోనే చె ప్పా.. దళితబంధు అందరికీ అందదని.. అది ఎన్నికల డ్రామా అని. హు జురాబాద్ ఉప ఎన్నికల్లో గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించి 600 కో ట్లు కుమ్మరించినా ప్రజలు ధర్మం వైపే నిలబడ్డారన్నారు. ఈటల రాజేం దర్ గజ్వేల్‌కు వస్తుండంటేనే ఇక్కడి ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకు లకు గౌరవం పెరిగిందన్న విషయం మర్చిపోవద్దన్నారు. రెండుసార్లు గుండెల్లో పెట్టుకొని ఆశీర్వదించి దీవిస్తే కనీసం బుక్కెడు బువ్వ పెట్టి వా రిపట్ల మర్యాద కనబర్చలేదన్నారు. కారుకు పంక్చర్ తప్పదని భావించి ఆగమాగమవుతూ కుటిల రాజకీయాలకు తెరలేపుతారు. డబ్బులైతే లే వు.. ధర్మం కోసం కొట్లాడే బిడ్డను.. మచ్చలేని మనిషిని.. ఆశీర్వదించం డన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే కౌలు రైతులను ఆదుకునే జిమ్మేదా రి మాది. పేద రైతులకు మాత్రమే రైతుబంధు ఇస్తాం. గింజ తరుగు లే కుండా ధాన్యాన్నంతా కొంటాం.. నిరుద్యోగులకు నౌకర్లిస్తాం.. నిండు మనసుతో దీవించండి. కేసీఆర్ పీడ విరుగుడు కావాలంటే ఓటుతోనే స మాధానం చెప్పాలన్నారు. దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అనే చెరువు తెగింది. ఇక అడ్డుకట్ట వేయలేరు. మామొచ్చినా, అల్లుడాపినా ఇక ఆగేది లేదు. పదేండ్లు కనీసం కనిపించ ని, పట్టించుకోని కేసీఆరే కలవలేకపోయినా.. క్షమించండి.. అన్నారంటేనే గజ్వేలో ఓటమి ఖాయమని భావించారని దుబ్బాక శాసనసభ్యులు ర ఘునందన్‌రావు అన్నారు. ఇన్ని రోజులు పాలించావో, దోచుకున్నావో, దాచుకున్నావో ఇక చాలు దొర .. అంటూ సెలవు చెప్పేందుకు గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 55 శాతం పైగా ఉన్న బిసిలను ఎంత మాత్రం పట్టించుకోని బీఆర్ఎస్ సర్కార్ కులవృత్తుల ద్వారా బతకండం టూ గొప్ప సలహా ఇచ్చి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసారన్నారు. బిసిలకు ఎం తటి ప్రాధాన్యత ఇస్తున్నారో మంత్రి పదవులు అనుభవిస్తున్న తలసాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్‌లే చెప్పాలన్నారు. అవసరమున్నప్పుడే ఆత్మీయ త, అవసరం తీరాక కన్నెత్తి కూడా చూడకపోవడం హరీష్‌రావు నైజమ న్నారు. సిద్దిపేటకు, గజ్వేల్‌కు, దుబ్బాకకు అన్నీ నేనే అంటూ పోజులు కొడితే దుబ్బాకలో గట్టిగా బుద్ధి చెప్పారని, ఆరడుగుల బుల్లెట్ అంటూ చెప్పుకుంటున్న ఆ బుల్లెట్ మందు లేదని, ఒట్టి బుర్ర మాత్రమే మిగి లిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి దళితుడే అంటూ మోసం చేసిన కేసీఆర్ కనీసం ఆ సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పద వి ఇవ్వని కేసీఆర్‌కు చావు దప్పు కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పో లీసులతో బెదిరిస్తాం.. అంటే కుదరదని, ఆకలినైనా భరిస్తాం తప్పితే ఆ త్మాభిమానాన్ని మాత్రం అమ్ముకోమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జి ల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు దారం గురువారెడ్డి, చొ ప్పదండి విద్యాసాగర్, బైరి శంకర్ ముదిరాజ్, ఉడుత మల్లేశం యాదవ్, కొత్తపల్లి వేణుగోపాల్, నలగామ శ్రీనివాస్, నందన్ గౌడ్, కుమ్మరి శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

బీజేపి గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన ఈటల రాజేందర్‌కు పార్టీ నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికా యి. వంటిమామిడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలుక గా వర్గల్ సరస్వతి క్షేత్రంలో పూజలు చేసిన అనంతరం గజ్వేల్‌లోని కో ట మైసమ్మను దర్శించుకున్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరెంటు కాటగల్సుడే

- గ్యారంటీ కార్డు కాదు..అది ఓ బోగస్ కార్డు
- టికెట్ నాదంటే నాది అంటూ కొట్లాట
- హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచింది. ఆడ ఏం డైలాగులు కొట్టిండ్రు. 20 గంటల కరెంటు ఇస్తమన్నరు. ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య...5 గంటల కరెంటిస్తం, అండ్లనే సగవెట్టుకోండ్రి అన్నడు. ఇక్కడ కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు కడుపుల మాట కక్కిండు.రైతులకు ఎందుకు 24 గంటల కరెంటు..వేస్ట్...3 గంటలు సరిపోతదని మాట్లాడు తున్నడు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కాటగలుస్తదని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ హుస్నాబాద్‌లో రూ.345 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గల్లీ గల్లీకి సిసి రోడ్లు, మున్సిపల్ కార్యాలయం, ఐడిసి బిల్డింగ్, ఎల్లమ్మ చెరువు సుందరీకర ణలాంటి ఎన్నో అభివృద్ధి పథకాలను తాజామాజీ శాసనసభ్యుడు వొడితల సతీశ్‌కుమార్ చేసారని ఆమె గుర్తు చేసారు. కాంగ్రెస్ చెప్పే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడప గడపకు ప్రచారం చేస్తామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పెదొకటి..చేసేదొకటి అంటూ ఆమె మండిపడ్డారు. కర్ణాటకలో విద్యుత్ సంక్షోభం ఏర్పడుతుందని తెలంగాణలో మాత్రం రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆమె కొనియాడారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమ య్యారని ఆమె దుయ్యబట్టారు. కర్ణాటకలో అమలు చేయలేదు కానీ తెలంగాణలో అమలు చేస్తారా అంటూ ఆమె ప్రశ్నించింది. హుస్నా బాద్‌లో కాంగ్రెస్ పార్టీలో ఒకరేమో టికెట్ నాదేనని కొత్తకొండ దేవాల యంలో ప్రచార రథాలకు పూజలు చేస్తుంటే మరో నేత కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయిందంటూ బస్సుల్లో కాంగ్రెస్ నేతలను తీసుకుపోతుంటే నవ్వు వస్తోందన్నారు. పిల్లర్లు కుంగితే దానిని పెద్ద హంగామా చేస్తున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్‌వి గ్యారంటీ లేని హామీలు అన్నారు. కర్ణాటకలో రైతులకు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రాంతంలో కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఓటేయద్దు అంటూ ప్ల-కార్డులతో తిరుగుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏడబోయిన రజిని, నేషనల్ లేబర్ కోపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, కౌన్సిలర్‌లు గోవిందు రవి, భాగ్యరెడ్డి, హరీశ్, కొంకటి నళినిదేవి,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడబోయిన తిరుపతిరెడ్డి, నాయకులు ఆయూబ్‌పాషా, తదితరులున్నారు.

అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలి

- మూడేళ్లలో రఘునందన్‌రావు చేసింది శూన్యం
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఎన్నికల సమ యంలో మాయమాటలు చెప్పే వారిని పక్కన పెట్టి అభివృద్ధి, సంక్షేమం చేసే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. తొ గుట మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షు లు బోయిని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లయి నా రఘునందన్‌రావు చేసిందేమీ లేదన్నారు. 55 ఏళ్లు పాలించి న కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. తెలంగాణ సాధించిన తొమ్మిదేళ్లలోనే అభివృద్ధి, సంక్షేమం దిశ గా దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే ఎన్నికల్లో సౌమ్యుడు, అభివృద్ధి సాధకుడు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎ మ్మెల్యేగా ఘన విజయం అందించాలని కోరారు. అంతకుముం దు కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యేగా ఘన విజయం అందించే లా ఆశీర్వదించాలని ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్‌లు దోమల కొమురయ్య, కం ది రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గో వర్ధన్‌రెడ్డి, సర్పంచ్, ఎంపిటిసిలు మెట్టు వరలక్ష్మి, స్వామి, మా ష్టి సుమలత కనకయ్య, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి, సొసై టి డైరెక్టర్ పి. నారాయణరెడ్డి, యూత్, సోషల్ మీడియా బా ధ్యులు బెల్లె మహేందర్, పన్యాల స్వామిరెడ్డితోపాటు తదితరు లు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు

కొండపాక, అక్టోబర్ 26, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు సమీ పిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు ఎలాంటి సరుకులను తరలించ డాన్ని నిషేధిస్తూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీలు ప్రారంభించారు. ఈ మేరకు కొండపాక మండలం వెలికట్ట రో డ్డు వద్ద జనగామ రోడ్డుపై గురువారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వ హించారు. ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఫోర్స్, బిఎస్ఎఫ్ వారు సం యుక్తంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

స్వేచ్ఛగా ఓటేయండి

- మీకు భరోసాగా మేమున్నాం
- ప్రచారాన్ని అడ్డుకునే హక్కు ఏవరికి లేదు
- హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్

కోహెడ, అక్టోబర్ 26, (మనం న్యూస్) : ఓటు ఎంతో పవిత్రమైన దని, దానిని స్వేచ్ఛగా వినియోగించుకోండి మీకు మేమ భరోసాగా ఉం టామని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్ అన్నారు. మండల కేంద్రం లో ఏసిపి సతీశ్, హుస్నాబాద్ సి.ఐ.కిరణ్ ఆధ్వర్యంలో సశస్త్ర సీమా బల్ కేంద్ర బలగాలతో గురువారం పోలీసుల కవాతు నిర్వహించారు. ఆనం తరం ఏసిపి సతీశ్ మాట్లాడుతూ ఓటర్లలో నమ్మకాన్ని, ధైర్యాన్ని కలిగిం చడానికి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికే ''ఫ్లాగ్ మార్చ్'' నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ అనేది విధి ని ర్వహణలో ఒక భాగమని, స్వేచ్ఛాయాత వాతావరణం కల్పించడానికి, సంఘ విద్రోహ శక్తులకు హెచ్చరికలు తెలపడానికి నిర్వహించడం జరి గిందన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరూ ఎన్నికలను ప్ర శాంతంగా నిర్వహించడానికి సహకరించాలన్నారు. ఆటంకం కలిగించే చ ర్యలను ఉపేక్షించేది లేదని, పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉం టూనే తమ విధి నిర్వహణ పట్ల బాధ్యతయుతంగానే వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. లేదంటే డయల్ 100, కంట్రోల్ రూమ్ 8712667100 కాల్ చేసి సమాచారం ఇ వ్వాలని ఆయన కోరారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావొద్దన్నారు. మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటు శాతాన్ని పెంచాలని ఆయ న సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరిపించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. పోలింగ్ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూ ర్చడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ పార్టీ నుండి ఏ వ్యక్తి వచ్చిన ఏ గ్రామంలోనైనా ప్రచారం చేసుకోవచ్చు అన్నారు. వారిని ఏవ రూ అడ్డుకోవద్దు అని ఆయన హెచ్చరించారు. అడ్డుకున్న వారి పై చట్టప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పారామిలటరీ దళాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏవరైన ఓటేయమని డబ్బులు పంచితే భారత ఎన్నికల సం ఘం నూతనంగా ప్రవేశపెట్టిన సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ సబ్‌ఇన్‌స్పెక్టర్ తిరుపతి, హుస్నాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తోట మహేశ్, అక్కనపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ తాండ్ర వివేక్, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

ఢీ.. అంటే ఢీ..

- ఇద్దరు 'గండ్ర'ల మధ్య బిగ్ ఫైట్
- రసవత్తరంగా భూపాలపల్లి రాజకీయాలు
- ఎత్తుకుపై ఎత్తులు
- పరిస్థితులపై ఎప్పటికప్పుడు అంచనాలు
- గ్రామాల్లో విస్తత ప్రచారాలు
- చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేతలు

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఢీ అంటే ఢీ అంటూ పోటీపడి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా ఈసారి ఇద్దరు గండ్రల మధ్య బిగ్ ఫైట్ ఎదురుకానుంది. ఇప్పటికే ఎత్తుకు పైఎత్తులు వేస్తూ, ఆయా మండలాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో విస్తతంగా ప్రచారాలు నిర్వహిస్తూ చేరికలపై ప్రత్యేక దష్టి పెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలోని వివిధ పథకాలపై విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆయా గ్రామాలలో పర్యటిస్తూ అభివద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కూడా గ్రామాల్లో విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఆయా గ్రామాలలో కార్యకర్తలు ప్రచారం చేసేలా చర్యలు చేపడుతున్నారు. ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా వివిధ పార్టీల నుండి తమ పార్టీలో నాయకులు కార్యకర్తలు చేరేలా పగడ్బందీ వ్యూహాలను రచిస్తున్నారు. దీంతో అటు నుండి ఇటు, ఇటు నుండి అటు నాయకులు, కార్యకర్తలు చేరుతూ పార్టీ కండువాలు మారుస్తున్నారు. ఏ పార్టీలో ఉంటే తమ భవిష్యత్ బాగుంటుందని అంచనాలు వేస్తూ కింది స్థాయిలోని అసంతప్తి నేతలు పార్టీ మారుతున్నారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఎన్నికల పోలింగ్ నాటికి ఏ పార్టీ బలహీన పడుతుందో, ఏ పార్టీ బలోపేతం అవుతుందో ఏ అభ్యర్థి విజయాన్ని సాధిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అనే చందంగా తీవ్ర పోటీ నెలకొనడంతో నియోజకవర్గంలో ఎన్నికలు ఉత్కంఠగా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో ఓ అభ్యర్థికి మరికొన్ని గ్రామాల్లో మరో అభ్యర్థికి ఇలా సమాన స్థాయిలో మెజారిటీ ఉన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరువురు ఎమ్మెల్యే అభ్యర్థులు రేసుగుర్రాల్లా ముందుకు పరుగు తీస్తున్నప్పటికీ చివరికి ఆ ఇద్దరిలో విజయం ఎవరిని వరిస్తుందో, భూపాలపల్లి గడ్డమీద ఏ పార్టీ జెండా ఎగురుతుందోననే ఉత్కంఠ పరిస్థితులు స్థానికంగా నెలకొన్నాయి.

కాంగ్రెస్ గూటికి పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్

- కండువా కప్పి ఆహ్వానించిన గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్): పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. శాయంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డికి కండువా కప్పి భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానించారు. శ్రీనివాస్ రెడ్డి వెంట సాధనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లావుడ్య వెంకటేశ్‌తోపాటు పలు గ్రామాలకు చెందిన మరో 200మంది బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివద్ధి శూన్యమని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మోసకారి పార్టీ అని భావించి, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన గండ్ర వెంకటరమణ రెడ్డిని గెలిపిస్తే, బీఆర్ఎస్ పార్టీకి వెళ్లాడని ఆరోపించారు. గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఉండి శాయంపేట మండలంలోని గ్రామాలకు చేసిన అభివద్ధి ఏమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యే తన ఆయిల్ ఫామ్ నుండి మొక్కలను భూపాలపల్లి నియోజకవర్గ రైతులకు అధిక ధరలకు ఇస్తూ, రైతులను నిండా ముంచుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. భూపాలపల్లిలో గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, అందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్సార్ వెంట శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చల్ల చక్రపాణిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తోటి మిత్రునికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రమేష్ బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతూ పదిహేను రోజుల క్రితం వరంగల్‌లోని హాస్పటల్‌లో సర్జరీ చేయించుకుని ఇంటికి చేరుకోవడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న అతని పాఠశాల మిత్రులు రమేష్ ను పరామర్శించి తమ వంతు సహాయంగా రూపాయలు 26500 వారి కుటుంబానికి అందించి, మనో ధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో మిత్రులు చింతకాయల లక్ష్మీనారాయణ, మండల మల్లయ్య, నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, ఒంటరి రాములు, మజ్జిగ కుమారస్వామి, మొగులాజి ఈశ్వర్, దూపటి రమేష్, జన్ను ప్రభాకర్, కట్టయ్య తదితరులు వున్నారు.

పొన్నాల లక్ష్మయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, అక్టోబర్ 26, (మనం న్యూస్): జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యనిమర్యాదపూర్వకంగాకలిసిసమావేశమైనారు.

మేడిగడ్డ బ్యారేజీ దుర్ఘటనపై విచారణ చేపట్టాలి

- మేడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటు సంఘటనపై తక్షణమే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు డిమాండ్

కాటారం, అక్టోబర్ 26, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం చేసిన మేడిగడ్డ ప్రాజెక్టు మేడిపండు చందంగా మారిందని ఆయన అన్నారు.మేడిగడ్డ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే పెద్ద ప్రాజెక్ట్ అని ప్రజలకు మాయ మాటలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, లక్షలాది ఎకరాలకు సాగు నీరు మరియు ప్రజలకు తాగునీరందించి తెలంగాణను సస్య శ్యామలము చేస్తుందని గొప్పలు చెప్పిన తెలంగాణ రాష్ట్ర మఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మంత్రులు రామారావు, హరీష్ రావులు కాంట్రాక్టుదారుల నుండి కోట్లాది రూపాయల కమిషన్స్ దండుకోని సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో, ఇదే అదునుగా కాంట్రాక్టుదారులు ప్రాజెక్ట్ నిర్మాణంలో నాసిరకం నిర్మాణా సామ్రాగ్రి వాడి లోపభూయిష్టమైన డిజైనింగ్‌లో ప్రాజెక్టు నాణ్యతకు తిలోదకా లివ్వడంతో, గతంలో వర్షాలకు బాహుబలి మోటార్స్ నీట మునిగి లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని, అదేవిధంగా పలిమేల మండలం ముంపుకుగురి కావడం జరిగింది, మేడిగడ్డ బ్యారేజిలోకి ఎక్కువ నీరు రావడంతో ముందస్తు హెచ్చరికలతో దశాలవారీగా గేట్లు ఎత్తవలసి ఉండగా ఒక్కసారి మొ త్తం గేట్లు ఎత్తడంతో రెండు వందల అరువై ఒక్క గొర్రెలు కొట్టుకుపోవడము జరిగింది, బ్యాక్ వాటర్ ద్వారా రైతులు పండించే పంటలకు నష్టం వాటిల్లు తుంది, నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందిచాలని లేని పక్షములో బిఎస్‌పి ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని తెలియజేసారు మూడు రోజుల క్రితం 18 వ నంబర్ పిల్లర్ నుండి ఇరవైవ నంబర్ పిల్లర్ వరకు వంతెన కంగి పోవడంతో వంతెన భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని బిఎస్‌పి మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మెడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాటు కాంట్రక్ట్ దారులు నైతిక బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ కాటారం మండల శాఖ తరుపున బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు.

బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ప్రజలు తరిమికొట్టాలి

- మావోయిస్టు పార్టీ వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి సుధాకర్ పేరిట లేఖ

వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 26, (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలంతా టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి, వారిని తరిమికొట్టాలని మావోయిస్టు పార్టీ వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి సుధాకర్ పేరిట గురువారం సోషల్ మీడియాలో లేఖ విడుదలైంది. ఈ లేఖలో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమావేశ నాయకులు ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ టిఆర్ఎస్ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజల మౌలిక అవసరాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. అధికారం సాధించడమే ప్రధాన లక్ష్యంగా ప్రజల రాజకీయ వెనుకబడుతనాన్ని ఆసరాగా చేసుకుని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, కులం, మతం వంటి వాటిని ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ప్రజల మౌలిక అవసరాలు ఏమాత్రం తీర్చకుండానే మూడోసారి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములను సామ్రాజ్యవాదులతో తొత్తులుగా మారిన ప్రభుత్వం హరితహారం, అభయారణ్యం పేరుతో భూములను అటవీ అధికారులతో దాడులు చేయించి లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కొన్ని కొన్నిచోట్ల పోడు భూములకు పట్టాల పేరుతో నామమాత్రంగా భూములను పంచుతూ ఆదివాసీలను ఏం మారుస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలుగా వాడుకుంటున్నాయని విమర్శించారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న కోడి భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ రైతుబంధు పథకం పెట్టి ధరణి పోర్టల్ పేరుతో ఉన్న భూములన్నీ భూస్వాములకే పట్టాలు చేసి, వారికే లబ్ధి చేకూర్చాయని అన్నారు. రైతుల పండించిన వరి పంటను తాలు, తడిచింది అనే పేరుతో ఇంతకు 25 కేజీలకు పైగా తరుగు తీస్తూ రైతులను తీవ్రంగా నష్టాలపాలు చేసిందని విమర్శించారు. ఈ కారణంగానే అనేకమంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వెంకటాపురం వాజేడు మండలాల్లోని కలిపాక, తిప్పాపురం, కొత్తగుంపు, ముత్తారం, పెంకెవాగు, కర్రే వానిగుప్ప, వంటిమామిడి, బొల్లారం, దూల పురం పెనుగోలు వంటి గ్రామాల్లో చెరువులను నీరు రాకుండా చేసి, కుంటల్లోకి నీరు చేరకుండా చేసి కరువు ఏర్పడే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, క్రమేపి వారిని వ్యవసాయానికి దూరం చేసే పరిస్థితులు కల్పిస్తోందని ఆరోపించారు. అటువైపు ప్రాంతాల్లోని ఆదివాసీలను పోలీసులు ఇన్ ఫార్మర్ల నిపంతో చిత్రహింసల గురిచేసి అక్రమ కేసులు బనాయించి రోజుల తరబడి స్టేషన్ల చుట్టూ తిప్పుకుంటున్నారని, అక్రమంగా జైల్లో బంధిస్తున్నారని, మరికొందరిని మావోయిస్టులకు ఇకపై సహకరించమంటూ తాసిల్దారుల సమక్షంలో బైండోవర్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఆసరా, రైతుబంధు, దళిత బంధు ఇస్తామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. ఈ పథకాలు కేవలం ప్రభుత్వ అనుకూల వర్గాలకు, దోపిడి దారులకు లబ్ధి చేకూరుతున్నాయి తప్ప పేద ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని విమర్శించారు. అన్యాయాలను ఎదిరించే వారిపై ఉప కేసులు పెడుతూ జైళ్ళ పాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో ప్రధానంగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉండగా అధికారం కోసం బిజెపిని ప్రధాన పోటీగా దింపి ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ లాభపడాలని చూస్తోందని విమర్శించారు. టిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి ఒప్పందం జరిగిందని ఆరోపించారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో ప్రజలంతా విప్లవాత్మక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నిలదీయాలనీ పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది

- కాంగ్రెస్ గాలి వీస్తుంది
- ప్రజా దీవన యాత్రలో నాయిని రాజేందర్ రెడ్డి..



కాజీపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరుగుతుందని, ఈ సునామిలో ప్రభుత్వం కొట్టుకుపోతుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తా శివాలయం నుండి గురువారం ప్రజాదీవన యాత్ర ప్రారంభమై కష్ణానగర్ కాలనీ, హనుమాన్ గుడి, జూబ్లీ మార్కెట్ మసీద్, వడ్డరి బస్తీ, సత్తయ్య సెట్ బిల్డింగ్ రోడ్డు, వేలంగని స్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్ బ్యాక్ సైడ్, విద్యానగర్, వాటర్ ట్యాంక్ బ్యాక్ సైడ్ మీదుగా సాగి విష్ణుపురి మూడు సింహాల విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఎ వినయ్ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక ప్రజల్లో తాము ఎక్కడ చులకన అవుతామనే ఉద్దేశంతో నాపై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాడనారు. నాపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక నా క్యారెక్టర్ అషాషినేషన్ చేయడానికి బిఆర్ఎస్ నాయకులు కుళ్ళు కుతంత్రాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని, ఈ గాలిలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుక పోతుందనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెలలోపే సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, ఆరూరి సాంబయ్య, మహిళా నాయకురాలు నాగపురి లలిత గౌడ్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, ఇప్ప శ్రీకాంత్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్సీ డిపార్టుమెంటు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి. రామకష్ణ, గుంటి స్వప్న, ఫ్రాన్సిస్ రెడ్డి, ఇన్నా రెడ్డి, సమ్మయ్య, ఎంవి రాజు, మానస, మాడు క్రాంతి, భరత్, నవీన్, సలీం, సందీప్, రాకేశ్, శంకర్, నసీం బాబా పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

వర్ధన్నపేట, 26 అక్టోబర్, (మనం న్యూస్): అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. వర్ధన్నపేట పట్టణానికి చెందిన మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి, కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తెలియపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఫిరంగి గడ్డలో మాజీ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శ్రీధర్ ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, పూర్వ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, పూర్వ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, నాయకులు పోశాల వెంకన్న, మహ్మద్ అక్బర్, గుంటి కుమారస్వామి, చిదురాల కుమారస్వామి, మహ్మద్ అఫ్సర్, మైస సురేష్ పాల్గొన్నారు.

మతుని కుటుంబానికి రూ.85 వేలు ఆర్థిక సాయం

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): మతుని కుటుంబానికి రూ.85 వేలు ఆర్థికసాయం అందించి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆకుల రాంబాబు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవలె మతి చెందాడు. కాగా ఈ విషయం తెలుసుకున్న అతనితో చదువుకున్న 2003-2004 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు గొప్ప హృదయంతోచేయి చేయి కలిపారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహకారం అందించారు. మొత్తం రూ.85 వేలు వసూలు కాగా గురువారం మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. రూ.85 వేలు ఆర్థిక సాయం అందించి, అన్నివిధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నాగపురి వెంకటేష్ గౌడ్, పెరుమాండ్ల రాజు, తౌటం నవీన్, మామిడాల శ్రీనివాస్, దాసారపు నరేష్, తూటిచర్ల రాజేందర్, కిరణ్, గోపగాని మహేష్, అనుప మహేష్, మొలుగూరి కుమార్, పల్లవేన కుమార్, జంగపెల్లి శ్రీధర్, సాదవిజయ్, రుద్రవీణ కుమార్, కొర్రి సాంబశివుడు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రచారం

- ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకండి గోసపడకండి
- ప్రచారంలో పాల్గొన్న హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి
- సతీష్ కుమార్‌కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

భీమదేవరపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్): భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజురాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి,హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బీఆర్ఎస్ యువ నేత వొడితల ఇంద్రనీల్ తదితరులు కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం, రసూల్ పల్లె, మల్లారం, వీర్లగడ్డ తండాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామ యువకులు .....

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్, హుజరాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో ఎలకతుర్తి మండలం వీరనారాయణపుర్ గ్రామంలోని 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, మాజీమంత్రి పెద్దిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గుడిసెవాసుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా

- సిపిఎం నుండి బిఆర్ఎస్‌లో 3 వేల కుటుంబాల చేరిక
- జక్కలొద్దిలో ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం
- గుడిసెవాసుల కుటుంబాలలో సభ్యుడిగా ఉంటా
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి) : గుడిసెవాసుల అభివృద్ధికి ఎమ్మెల్యే నరేందర్ కట్టుబడి ఉన్నానన్నారు వరంగల్ నగరంలో ఉన్నటువంటి జక్కలొద్ది ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్నటువంటి సిపిఎం గుడిసెలకు సంబంధించిన రామ సురేందర్ నగర్ ప్రాంతంలో సుమారు 3 వేల కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఉదయాన్నే జక్కలొద్ది సందర్శనకు వెళ్లారు ఈ సందర్భంగా ప్రజలందరూ కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా తూర్పు నియోజకవర్గంలో ఉన్నటువంటి సుమారు 40 గుడిసె కేంద్రాలలో ఎమ్మెల్యే నరేందర్ రోడ్లు డ్రైనేజ్, మంచినీరు, కరెంటు మీటర్లు, ఇండ్ల పట్టాలు అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి వాళ్లందరిని సమావేశ పరిచి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కాలనీకి కావాల్సిన సమస్యలన్నీ కూడా తెలుసుకోని పట్టాలందించిన తీరు హర్షణీయమని, ఈ సందర్భంగా జక్కలొద్దిలో ఏర్పాటు చేసిన గుడిసెల్లో రోడ్లు, డ్రైనేజ్, మంచినీళ్లు, కరెంట్ ఇలాంటి సౌకర్యాలు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించిన ఎమ్మెల్యే ఆ ఊరు అభివృద్ధి కోసం తప్పకుండా సహకారం చేస్తానని గతంలో నగరంలో ఉన్నటువంటి సీపీఎం నాయకులు బిఆర్ఎస్‌లో చేరినప్పుడు ఏదైతే హామీ ఇచ్చి వాళ్ళందరి కావాల్సిన డెవలప్మెంట్ పట్టాలతో సహా అన్ని అందించాం అలాగే ఈ జక్కలొద్దిని కూడా అభివృద్ధి చేయడానికి తాను బాధ్యత తీసుకుంటానని ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది. ప్రజలందరూ ముక్కుమ్మడిగా సుమారు 3 వేల కుటుంబాలు ఎమ్మెల్యే నరేందర్ వెంట అడుగువేస్తామని రామ సందీప్ అట్లాగే అక్కడ ఉన్నటువంటి మిగతా సిపిఎం శాక కార్యదర్శులకు, నాయకులకు, మహిళా కార్యకర్తలకు, మహిళా లీడర్లు, అందరు ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆ ఊరికి గతంలో ఉన్నటువంటి పేరు ప్రగతి నగర్ అని పెట్టారు కానీ ఆ ఊరికి ఎలాంటి ప్రగతి లేదు కాబట్టి అక్కడ గతంలో సిపిఎం పార్టీలో పనిచేసి గుడిసెవాసుల కోసం పేదల కోసం పనిచేసి అమరుడైనటువంటి కార్పొరేటర్ రామ సురేందర్ పేరు ఆయన జ్ఞాపకార్థంగా కాలనీకి రామ సురేందర్ నగర్‌గా ఎమ్మెల్యేగా నామకరణం చేశారు. రామ సురేందర్ నగర్ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటు మాలాంటి పేదల కోసం పనిచేసినటువంటి నాయకుడిని మేము కాపాడుకుంటామని అట్లాగే రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే నరేందర్ వెంట నడిచి నరేందర్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపి రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పులో ఎగిరేది గులాబీ జెండా అని ఊరు అభివృద్ధి చేసుకోవడం కోసం ఎమ్మెల్యే నరేందర్ గెలిపించుకుంటామని వాగ్దానం చేసి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు లావణ్య నిమ్మల, అల్లాడి యాకయ్య, వెంకటేశ్వర్లు బూడిద, కందగట్ల రఘుపతి, కోట విజయ్, కొత్తూరు అనిల్, కొత్తూరు రాజు, మంద కిట్టు, కలకోటి శ్యామ్, పూసల రేవతి, నరేష్, రత్న, అనూష, శంకర్, మైరునిస్సా, షాహిన్, లక్ష్మణ్, మానస, పూర్ణ చెందర్, సిహెచ్ రాజు, ఓర్సు, రేణుక, స్వప్న, కోమల, ప్రవళిక, ఇమ్మడి శ్రీనివాస్, ఎండి పాషా, జన్ను భరత్, మిట్టపెల్లి రమేష్, మొగుళ్ళ సునీల్, రెడ్డి సుమలత, ఆలనా, ఎండి షరీఫ్, బొంత సంపత్, లావణ్య తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుంది

- స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

చిల్పూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆ పార్టీ స్టేషన్గన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని ఫతేపూర్, నష్కల్ గ్రామాలలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ పథకాల ద్వారా గడపగడపకు పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని ఆమె అన్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసింది శూన్యమని ఆమె అన్నారు. 2024 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే తరువాయని, అనంతరం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ప్రజలందరూ చూస్తారని ఆమె స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎలాంటి అభివద్ధి చెందలేదని తద్వారా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, మండల బీసీసీ అధ్యక్షులు బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ ఇమ్లా నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు శోభ, ఉపాధ్యక్షురాలు సుప్రియ, మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, రాజు, మదన్, బాలరాజు, తిరుపతి, రామ్ లాల్, వెంకట్ రామ్, హుస్సేన్, భాస్కర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చుకు సాయమందించిన చిన్నారి

- తాను దాచుకున్న 5 వేల రూపాయలు ఎమ్మెల్యే నరేందర్‌కు అందజేత

వరంగల్ టౌన్, అక్టోబర్ 26, (మనం న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానా వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్క్ వేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు తన గెలుపుని కాంక్షిస్తూ మద్దతుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా రాజశ్రీ గార్డెన్స్‌లో జరిగిన ఓ సమావేశానికి 39 వ డివిజన్ కు చెందిన చిన్నారి జుబేరియా వచ్చి తాను దాచుకున్న డబ్బులు 5 వేల రూపాయలను ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు కోసం అందించి ఎమ్మెల్యే గెలుపులో భాగస్వామ్యం అవ్వాలని తాను ఈ 5 వేలు అందిస్తున్నానని, రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే నరేందర్ మరోమారు గెలిచి మంత్రిగా రావాలని చిన్నారి జుబేరియా కోరుకుంది. ఎమ్మెల్యే నరేందర్ గెలుపును కాంక్షిస్తూ నియోజకవర్గంలో ఇప్పటికే చాలా సంఘాలు వ్యాపార వాణిజ్యాలు తమ పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేయడం తెలిసిందే. ప్రజల ఆదరాభిమానాలకు వారు చూపిస్తున్న ప్రేమకు చిన్నారి అందించిన సాయానికి ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే నరేందర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

బిజేపి పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయటానికే బిజేపిలో చేరారు

సంస్థాన్ నారాయణపురం, అక్టొబర్ 26, (మనం న్యూస్) : బిజేపి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి బిజేపిలో చేరి తిరిగి కాంగ్రేస్ పార్టీలోకి చేరారని బిజేపి పార్టీ జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజేపి పార్టీ అభివృదిని అడ్డుకునే ప్రయాత్నంలోనే భాగంగానే బిజేపి పార్టీపై అభిమానం వున్నట్లు నటించి పార్టీలో చేరి మరోపార్టీలో చేరడంతో బిజేపి తీవ్ర నష్టం జరుగుతుందని ఉద్దేశంతోనే బిజేపిలో చేరి మరో పార్టీలోకి చేరారని ఇద్దంత ఒక నాటకం ఆడినట్లు కనబడుతుందని అయన అన్నారు. ఇలాంటి నాయకులు బిజేపి పార్టీకి అవసరం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని వ్యతిరేఖించారు. రాజగోపాల్‌రెడ్డి ఎక్కడి నుండి పోటి చేసిన బిజేపి కార్యకర్తలు ఓడగొట్టడమే లక్ష్యంగా పని చేస్తామని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్కూరి గిరి, వంగరి రఘు, బచ్చనగోని దేవేంధర్, మాజి సర్పంచ్ కోన్‌రెడ్డి నర్సింహ్మ, సంగిశేట్టి లక్ష్మినారాయణ, వెంకటాచారి, నందగిరి జగత్‌కుమార్, జక్కర్తి బిక్షం, గుండు రాజు, వెల్జాల శ్రీను, రాజు, సుర్వి రాజు, గొల్లూరి యాదగిరి, గూడురి మంజునాథరెడ్డి, అచ్చిని ప్రవీణ్ కుమార్, దేవిరెడ్డి జంగారెడ్డి, సుర్గి సురేష్, మారగోని సాయి, నరేష్, సైదులు, పాలకూర్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలి

- చెన్నారావుపేట మండల ఎన్నికల ఇన్చార్జి, రాష్ట్ర రైతు బంధు సమితి డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మలు దహనం

చెన్నారావుపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్) : చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కంది కష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రైతుబంధు సమితి డైరెక్టర్ రాయుడు రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రైతు బంధు పథకాన్ని ఆపాలని ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రం అందించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతులకు అందె పెట్టుబడి సహాయాన్ని ఆపాలనడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గుందా అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఓట్ల కోసం తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులను అడుగడుగున రైతులు నిలదీయాలని చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ రైతుబంధు అమలు చేయట్లేదని తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు తమకు ఓటమి కలుగుతుందని భయంతో సీఎం కేసీఆర్ రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం ఆపాలని చూస్తున్నారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, జడ్పి కో ఆప్షన్ సభ్యులు రఫీ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా రైతు కోర్నేటర్ తుట్టి శ్రీనివాస్, సర్పంచ్ మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామ్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ కష్ణ చైతన్య, అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురారి రవి, క్లస్టర్ బాధ్యులు వీరారెడ్డి, బద్లు నాయక్, సర్పంచ్ సమ్ము నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు గాఫ్ఫర్, గ్రామ కన్వీనర్ కుసుమ నరేందర్ యూత్ కన్వీనర్ ముడు రమేష్, రాజేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబయ్య, దొగల రాజ్‌కుమార్, గుగులోతు రాజు, సాదు నర్సింహా, నర్మెట్ట సాంబయ్య, సుంకరి సన్నీ, లింగ తదిరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి) : స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను సమర్థవంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీసు కార్యాలయంలో గురువారం ఎన్నికల విధులు, పెండింగ్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లపైన ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికలను, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛయుతంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరు కత నిశ్చయంతో, 24 గంటలు అప్రమత్త తతో విధులను నిర్వహించాలని అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రభావి తం చేయడానికి డబ్బు, మద్యం, ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించ కుండా చెక్ పోస్టుల వద్ద వివిధ శాఖల సమన్వయంతో కట్టుదిట్టంగా తని ఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగే షన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నా రు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇ న్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గు రించి పోలీసు అధికారులకు వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చే సి జిల్లాకు మంచి పేరు తేవాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, కేసుల్లో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని, మహిళలకు సంబంధించిన నేరాల్లో, పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ (ఏఆర్) వి. శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, కాటారం డిఎస్పి జి. రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు వేణు చందర్, రామ్ నర్సింహారెడ్డి, రంజిత్, కిరణ్, అజయ్ కుమార్, రవీందర్, రాజేశ్వరరావు, సూర్య ప్రకాష్ జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

మాణిక్ రావు ఠాక్రే, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాల నిలిపివేతకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందని, అందులో భాగంగానే దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బంధు, రైతుబంధు, గహలక్ష్మిలాంటి పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి మాణిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న నేతత్వంలో వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావులు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతుల కోసం, దళితుల కోసం, గిరిజన మైనార్టీల కోసం, బీసీల కోసం, ఇండ్లులేని నిరుపేద కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన గహలక్ష్మి పథకాలను నిలిపివేయాలని అభివద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలపాలని వారు పిలుపునిచ్చారు. పేదల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తూ సబ్బండ వర్గాల అభివద్ధిని ఆకాంక్షిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కరాబు మలహల్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- వైస్ ఎంపీపీ పోలింగ్ రాజేశ్వర్ రావు

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్) : ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి ఆదేశాల మేరకు సబ్ సెంటర్ డాక్టర్ రాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డాక్టర్ల సూచనల మేరకు వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు దోమలు వద్ధి చెందకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు చేసి, ఇద్దరు జ్వర పీడుతులను గుర్తించి వారి రక్తనమునాలను సేకరించడం జరిగిందని డాక్టర్ రాణి తెలిపారు. అనంతరం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందిచే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం షబేదా, ఆశ వర్కర్లు భారతి, కష్ణవేణి, శోభ, సౌందర్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం అభివృద్ధి సబితతోనే సాధ్యం

- పని చేసే ప్రభుత్వానికి అండగా నిలుద్దాం: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

ఎల్బీనగర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యం అని మహేశ్వరం నియోజక వర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్లా అరవింద్ శర్మ అన్నారు. గురువారం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని సౌభాగ్యపురంలోనీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సబితా ఇంద్రా రెడ్డి గెలుపు పై గడప గడప కు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలబడదామని, ఆయన ఆధ్వర్యంలో మంత్రిగా పనిచేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలబడదామని అన్నారు. బిఆర్ఎస్‌కు ఏ పార్టీ పోటీ కాదు అని అన్నారు. మంత్రి నియోజకవర్గంలో ప్రైవేటు కంపెనీలు ఎన్నో తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సాజీద్, మంత్రి శ్రీనివాస్, జాహెద్, జగన్, శేఖర్, యాదవ రెడ్డి, రమేష్ గుప్తా, రమేష్ కురుమ, ఊర్మిళ రెడ్డి, సునీతా రెడ్డి, సుజాత రెడ్డి, మాధవి, అనురాధ ,లత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- జడ్పిటిసి జోరుక సదయ్య

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పర్లపల్లి లో భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డికి మద్దతుగా జడ్పిటిసి జోరుక సదయ్య ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రచార అనంతరం జడ్పిటిసి జోరుగా సదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివద్ధి ప్రజలకు ఎంతో మేలు జరిగిందని రానున్న రోజుల్లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని తెలంగాణలో ఏర్పరచుకుంటే జరిగిన అభివద్ధి కంటే ఇంకా 100 రెట్లు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివద్ధి చేయొచ్చని సిరిసంపదల గల మన రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాలని లేనియెడల మన పిల్లల భావితరాల భవిష్యత్తు సర్వనాశనం అవుతుందని భారత రాష్ట్ర సమితి మేనిఫెస్టో ప్రతి ఇంటి గడపకు చేరవేయడం జరిగిందని రానున్న రోజుల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారత రాష్ట్ర సమితి భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలను ఆపాలని కుట్ర పన్నుతున్నారు

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): సిఎం కేసిఆర్ రాష్ట్రం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆపేందుకు ప్రతి పక్షాలు కుట్ర లు పన్నుతున్నాయని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువా రం కాంగ్రెస్ పార్టీ రైతుబంధును ఆపాలని ఈసికి పిర్యాధు చేయడంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రద్దుల పార్టీఅని, ఆ పార్టీ చేస్తున్న చర్యలపై ప్రజలు ఉద్యమించాలని, గ్రామాలలోకి వచ్చే ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తిరుగబడాలని పిలుపునిచ్చారు. తెలంగా ణలో అమలు చేస్తున్న మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగు తున్నారని భయం పట్టుకుందని అన్నారు. కర్ణాటకలో ఏకంగా విద్యుత్ కోసం సబ్ స్టేషన్‌లలో మొసళ్లను వదిలే పరిస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కేసిఆర్ పథకాలులేవని, ఈ రాష్ట్రంలో పథకాలు ఆపివేస్తే ఎక్కడా పంచాయితీ ఉండదనే కుట్రలు చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపిలు ఒకటే అజెండాతో పని చేస్తున్నాయని, మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీ యాలను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. అభ్యర్థులను ఇచ్చి పుచ్చుకుంటున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీని ఎదగనీయకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజల కోసం పని చేసే పార్టీని ప్రజలు గుర్తించలన్నారు. బిజెపి పాలనలో పెనం నుండి పొయ్యిలో పడ్డ చందంగా దేశ ప్రజల పరిస్థితి మారిందని, ఒక్కసారి అవకాశం ఇవ్వాల ని అడుగుతున్న బిజెపి కి అసలు అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు.

గడపగడపకు కేసిఆర్ భరోసా ప్రచారాన్ని



ప్రారంభించిన మంత్రి

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట ఎ మ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం పట్టణం లోని 2వ వార్డు కుడకుడలో గడపగడపకు కేసిఆర్ భరోసా ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సం క్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని, కేసిఆర్ ఎంతో ముందు చూపుతో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, చేసింది కొంతేనని నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని అందుకు తనను మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మేనిఫేస్టోను వివరించారు. 33వ వార్డులో మం త్రి సతిమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత ఇంటింటికి పార్టీ ప్రచారం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఆవిష్కరించి, ప్రజలకు వివరించా

రు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సినీయర్ నాయకుడు బిఆర్ఎస్‌లో చేరిక

సూర్యాపేటకు చెందిన సినీయర్ బిజెపి నాయకులు, మాజీ మున్సి పల్ కౌన్సిలర్ నల్లగుంట్ల అయోధ్య ఆ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో ఆయన బిఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని, అభివృద్ధికి మద్దతు తెలిపేందుకే పార్టీలో చేరానని, సూర్యాపేట మెట్రో నగరంగా రూపుదిద్దుకోవడం వెనుక మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్, అక్టోబర్ 26, (మనం న్యూస్) : పట్టణంలోని 3 వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన దినసరి కూలీ ఉప్పతల శ్రీహరి అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొం తగాని శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబానికి ఆర్థికసహాయాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, నాయకులు కడి యాల రామకృష్ణ, తేజవత్ సైదులునాయక్, నాగునాయక్, రామిశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శక్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాలకీడు, అక్టోబర్ 26, (మనం న్యూస్): మండల పరిధిలోని జాన్‌పహాడ్ గ్రామపంచాయితీ కల్మెట్‌తండాలో గురువారం గిరిజన శ క్తి ఆధ్వర్యంలో మిర్యాలగూడె ఆపోల్ రిచ్ ఆసుపత్రి వారి సహకారం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ భూ క్య గోపాల్‌నాయక్, సర్పంచ్ రూపావత్ గోరిలు ప్రారంభించారు. ఈ శిబిరంలో 200లమందికి ఉచితంగా బీపీ, షూగర్ పరీక్షలు, ఊపిరి తిత్తులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వా రికి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో గిరిజన శ క్తి రాష్ట్ర కార్యదర్శి కేలవత్ మధునాయక్, ఎంపిటిసి బానవత్ విజ యవెంకట్‌నాయక్, డా. రాగ మాలికదేవి, డా.ఝాన్సీ, డా. లక్ష్మీబా య్, మార్కెటింగ్ టీం బాబునాయక్, పాండు, రవీంద్ర, హరీష్‌రెడ్డి, నిర్వహకులు మోతీలాల్, వెంకటేశ్వర్లు, దీప్లా, నాగరాజు, చంటి, అవి నాస్, జాను తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

గరిడేపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్) : మండల కేంద్రంలో ని ఎండిపోయిన వరిపొలాలను గురువారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బోర్లు బావుల, చెరువులు క్రింద వరినాటు వే సుకుని ఎకరానికి రూ. 50వేలు పెట్టుబడి పెట్టి, నీరు అందకపోవడం వలన వరిపొలాలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ముందు జా గ్రత్త చర్యలు తీసుకోకుండా రైతులకు ఎలాంటి సూచనలు ఇవ్వకపో వడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశా రు. వెంటనే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేల చొప్పున నష్టపరిహారం ఇ వ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్‌కే. హుస్సేన్, కృష్ణారెడ్డి, నర్సయ్య, సీతరాము లు, శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రిలో మహిళ పేషెంట్‌కు ఏబి పాజిటివ్ రక్తం అత్య వసరం కాగా గురువారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారాసాయి , శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లడ్‌డోనర్ కాశీవిశ్వనాథ్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు పంపి ఏబి– పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యు లు కాశీవిశ్వనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వమాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్త దానం చేయవ చ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైత న్య బ్లడ్ డోనేష న్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒ క్కరూ రక్తందానం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 26, (మనం న్యూస్): ప్రభుత్వ పాఠ శాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీయూపీఎస్ ప్రధానో పాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. గురువారం పాఠశాలలో సీఎం ఆ ల్పాహారం పథకంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆల్పాహారంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయికుమార్, రాము త దితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి, అక్టోబర్ 26, (మనం న్యూస్): మండల పరి. దిలోని తాటిపాముల గ్రామంలో పిఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పిఎస్‌సిఎస్ కార్యదర్శి కృ ష్ణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17కు మించకుండా తీసుకొని వచ్చి ప్రభుత్వ అందించే మద్దతు ధర గ్రేడ్ ఎ క్వింటాకు రూ. 2203, గ్రేడ్ బి క్వింటాకు రూ. 2183 ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్‌రెడ్డి, సిబ్బంది రవీందర్, ఏకస్వా మి, మల్లేష్, సోమన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

తిరుమలగిరి, అక్టోబర్ 26, (మనం న్యూస్): మండల పరి ధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజ న నాయకులు గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ క్యాంపు కార్యాలయంలో గాదరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పా ర్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువ కప్పి ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రఘు నందన్‌రెడ్డి, సోమన్న, శ్రీను, గణేష్, కొమురయ్య, రమేష్, తదిత రులు పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకునే పార్టీ బిఆర్ఎస్

పెన్‌పహాడ్, అక్టోబర్ 26, (మనం న్యూస్): మాట ఇస్తే నిల బెట్టుకునే పార్టీ బిఆర్ఎస్ అని రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యు లు వట్టెద్దు నర్సింహరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో ని అనంతారం గ్రామంలో గల సీతారామాంజనేయస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించి గడపగడపకు వివరించా రు. అనంతరం మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గా న్ని వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి కేసీ ఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాడని అన్నా రు. మరోకసారి అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి రూ. 15 లక్షల బీమా సన్న బియం, ప్రతి మహిళకు రూ. 3 వేల పెన్షన్, రూ. 400 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేయడం జరుగుతుందని అన్నా రు. ఇందులో భాగంగా రూ.16 వేలవరకు రైతుబంధు పెంపు, అగ్ర వర్ణ పేదలకు గురుకులాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి అనిత, సర్పంచ్ శ్రీని వాస్‌రెడ్డి, ఎంపిటిసి రేవతి, నాగార్జున, మస్తాన్, ధర్మారెడ్డి, నారా యణరెడ్డి, విజయ్, షఫి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కన్నెబోయిన శ్రావణ్‌ను సన్మానించిన యూత్ సభ్యులు

నాగారం, అక్టోబర్ 26, (మనం న్యూస్) : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామం వ్యవసాయ కుటుంబానికి చెందిన కన్నెబో యిన అంజయ్య–రేణుకల రెండవ కుమారుడు శ్రావణ్ సీఐఎస్ఎఫ్ ప్రకటించిన ఫలితాలలో సీఐఎస్ఎఫ్ (సెంట్ర ల్ ఇం డస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్) జాబును సాధించిన సందర్భంగా నాగా రంబంగ్లా గ్రామానికి చెందిన రాక్‌స్టార్ యూత్ సభ్యులు క న్నె బోయిన శ్రవణ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, హరీష్, నాగరాజు, లింగరాజు, మహేష్, లక్ష్మణ్, శశి, సాయి, సతీష్ పాల్గొన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

- అభివృద్ధి చేశా ఆశీర్వధించండి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు, అక్టోబర్ 26, (మనం న్యూస్): మేళ్ళచె ర్వు మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల బూత్‌కమి టీ, ముఖ్యనాయకుల ఆత్మీయ సమ్మేళనం గురువారం కార్యక్రమం జరి గింది. ఈ సమావేవంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అభివృద్ధిని చూసి ఆశీర్వధించి గెలిపించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో హుజూ ర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూపని చేయాలని, ప్రతి ఇంటికి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వి వరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్త లు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. అభివృద్ధి వైపే హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి బారీ మెజా ర్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. ఈనెల 31న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరె డ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండ ల ఇంఛార్జ్ అన్నెం శౌరిరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు బస వయ్య, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జేవీఆర్, డీసీసీ బీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ ఇ

మ్రాన్, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో. మండల పరిధిలోని అంజలీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చెందిన 9కుటుంబాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరి కి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌న గర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నా యకులను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అ మలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకు లు, కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు మొగలి వీరయ్య, అంకాల సీతయ్య, ముసలి, ఎంకన్న, హుస్సేన్, పుల్ల మ్మ, చంద్రరావు, మల్లయ్య, నర్సింహరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జె డ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఉపసర్పంచ్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలి
- కలెక్టర్ వెంకట్రావు

హుజూర్‌నగర్, అక్టోబర్ 26, (మనం న్యూస్) : ఎన్నికల విధులు ని ర్వహిస్తున్న అధికారులు సమన్వయంతో పనిచేసి అప్రమత్తంగా ఉండాలి, ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోని స్వ ర్ణ వేధిక పంక్షన్ హాల్‌లో ఎఫ్ఎస్‌టీ, సీఎస్‌టీ, సీఎస్, టీవీఎస్‌టీ, ఎంసీసీ టీంలు, పోలీస్, రెవిన్యూ. ఎక్సైజ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై స మీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డేలు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ప్రతి విషయా న్ని క్షున్నంగా పరిశీలిస్తుందని జీపీఎస్ ద్వారా నోడల్ టీంలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారన్నారు. చెక్‌పోస్ట్ జిల్లా సరిహద్దులలో అప్రమత్తంగా ఉం డాలని ఎన్నికలపై వచ్చే ఫిర్యాదులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకో వాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పనిచేస్తున్న అధికారులందరూ అప్రమ త్తంగా ఉండి సమర్థవంతంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాల న్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 113కేసులలో 3కోట్ల 43లక్షల నగ దు సీజ్ చేయడం జరిగిందని సీజ్ చేసిన నగదుకు సరైన ఆధారాలు చూ పి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా 77కేసులలో రూ. 1కోటి 74లక్షల రూపా యలను తిరిగి వారికి అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ద్వారా ఐడీ లిక్కర్ 205కేసులు నమోదు చేయబడి 95మందిని అరెస్టు చే సి 30,999 లీటర్ల మధ్యం వాటి విలువ రూ. 1,80,99,252లు, 20వాహ నాలు సీజ్ చేసినట్లు తెలిపారు. మండలాల వారిగా అధికారులను మోడ ల్ కోడ్ ఆఫ్ కండెక్ట్ నిర్వహణ ఏఎంఎఫ్, బీఎంఎఫ్, మోడల్ పోలీసు స్టే షన్స్, స్వీప్ యాక్టివిటీస్,పీడబ్ల్యూడీ ఓటర్స్, 80సంవత్సరాలు నిండిన వోయో వృద్ధులందరికి పోస్టల్ బ్యాలెట్ పంపిణీ అధికారులను అడిగి తె లుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీసీ నోడల్ అధికారి సతీష్ కుమార్, జిల్లా ఎక్సైజ్ సూపరెండెంట్ అనిత, హుజూర్‌నగర్ ఎన్నికల అ. దికారి జగదీశ్వర్‌రెడ్డి, ఏఆర్‌వోలు, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బూత్ కమిటీ నాయకులు పార్టీ గెలుపులో కీలకం

ఆత్మకూర్ ఎస్, అక్టోబర్ 26, (మనం న్యూస్): బూతు కమిటీ నా యకుల పనితీరు పార్టీ గెలుపులో కీలకమని బిఎస్పీ నియోజకవర్గ ఎమ్మె ల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధి లోని నిమ్మికల్ గ్రామంలో ఎస్ఎస్ ఫంక్షన్‌హాలు నందు అన్ని గ్రామాల బూతు కమిటీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి కార్యకర్తల సైనికుల్లా పని చేయాలని, తాను గెలిస్తే బహుజన బిడ్డల దశదిశ మారిపోతుందని, కార్యకర్త నిరంతరం అందుబా టులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తొంబై శాతం ఓ ట్లు కలిగిన మనం, పదిశాతం ఉన్న అగ్రకులాల అధిపత్యం కింద పని చేయడమేంటాని ప్రశ్నించారు. ఈ విధానం పారద్రోలడానికే బహుజన బి డ్డగా మీ ముందుకు వచ్చానని, ప్రతి ఒక్కరు చిత్త శుద్ధతో ఓటు వేసి బ హుజన వాధాన్ని గెలిపించుకోడానికి సమయం ఆసన్నమైందని, పేర్కొ న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లింగా నాయక్, చాంద్ పాషా, సైదులు, దాసరి నరేష్, మధు, నిరంజన్, మహదేవ్, ఆశోక్, తదితరులు పాల్గొన్నా రు. చివ్వెంలః మండల పరిధిలోని రాజ్ తండా, లక్ష్మీతండాలలోని కాంగ్రె స్ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు

బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన ముసు గు తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, విషయం తెసుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలే వేసి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 26, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 2వ వా ర్డు సభ్యురాలు వల్లెపు రామక్క, వల్లపు వెంకన్న, శ్రీను, సైదులు, నెల్లుట్ల సైదులు, మంజుల, సతీష్, సందీప్, కృష్ణ మరికొంత మంది గురువారం సూర్యాపేట జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ దరూరి యోగానందచార్యుల స మక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెం డా ఎగరడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కుంటిగొర్ల శ్రీనివాస్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బన్వరి ఉపేం దర్, సీనియర్ నాయకులు బాష్పోలు శ్రీనివాస్, మందడి పూర్ణచంద్రారె డ్డి, బొరోజు ఉపేందర్, నెల్లుట్ల సురేష్, వల్లపు సాయిలు, కన్నెబోయిన ఉపేందర్, బాష్పోలు ఉపేందర్, కుంటిగొర్ల నవీన్, ఆడేపు కృష్ణ, మర్యాద ఉమేష్, గొల్ల వెంకన్న, మోర్తలనవీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించండి

- వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 26, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో, మల్కపేట రిజర్వాయర్‌తో మెట్ట ప్రాంతమైన కోనరావుపేట మండలానికి తాగు, సాగునీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి, బావుసాయిపేట, గోవిందరావుపేట తండా, వట్టిమల్ల, గొల్లపల్లి, కమ్మరిపేట తండా, జై సేవాలాల్ బుక్యా రెడ్డి తండా, మరిమడ్ల, అజ్మీరా తండా, కొండాపూర్ గ్రామాల్లో జడ్పీ చైర్ పర్సన్ అరుణ- రాఘవరెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతిలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత రెండు పర్యాయల్లో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్ళీ ఒకసారి కారు గుర్తుకు ఓటేసి, బి.ఆర్.ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని అలాగే మీ ప్రాంత ముద్దు బిడ్డగా మీ సమస్యలు తెలిసిన వాడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలాలలోని ప్రతి

గ్రామాలలో సమస్యలపై మంత్రి కేటీఆర్ గారితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలందరికీ బంగారు భవిష్యత్తు కావాలన్నా, మన బతుకులు మారాలన్న మళ్లీ ఒకసారి బిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో పర్యటనకు వెళ్లిన చల్మెడ, జడ్పీ చైర్ పర్సన్ అరుణరాఘవ రెడ్డితో కలిసి శ్రీ రాములపల్లె, మామిడిపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

కోనరావుపేట మండలంలోని ఆయా గ్రామాల పర్యటనకు వెళ్లిన చల్మెడ సమక్షంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన 20మంది యువకులు, బావుసాయిపేటకు చెందిన 20మంది యువకులు, గొల్లపల్లికి చెందిన 20 మంది యువకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జెడ్పి చైర్పర్సన్ అరుణ, చల్మెడ లక్ష్మీ నరసింహారావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బెల్లంపల్లిలో పోలీసుల కవాతు

బెల్లంపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లిలో నిర్వహించిన పోలీస్ కవాతును అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్, డిసిపి రామ్ నాథ్ కేకన్ ప్రారంభించారు. ఈ కవాతు తిలక్ స్టేడియం నుంచి ఎఎంసీ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలకు భరోసా ఇవ్వడానికి కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిబి సదయ్య, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్సై కుటుంబానికి చెక్కు అందించిన ఎస్పీ సురేష్ కుమార్

కొమురం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 26 (మనం న్యూస్): గత ఫిబ్రవరిలో గుండె పోటుతో మరణించిన ఎఆర్ ఎస్సై ఎం.సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎస్పీ కె.సురేష్‌కుమార్ చెక్కును అందించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మృతుని సతీమణి ఇందిరకు ఏడు లక్షల 98వేల రూపాయల విలువ చేసే చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సురేందర్ రెడ్డి కుటుంబానికి భద్రత నిధి కింద చెక్కును అందించినట్లు, రావలసిన మరిన్ని బెనిఫిట్స్‌ను త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అచ్చేశ్వరరావు, డిపిఓ ఏవో శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ సంఘం ప్రెసిడెంట్ విజయ్ శంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వామి పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

తిమ్మాపూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న రైతు బంధు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దిష్టి బొమ్మ లను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధాన విధానాలు అవలంభిస్తుందని, రైతు బంధు, రుణమాఫీ వంటి రైతు సంక్షేమ పథకాలను నిలిపివేయాలని జాతీయ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారాడన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధుతో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

హుజురాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎలాగైనా అడ్డుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆపాలని చూసి కాంగ్రెస్ పెద్ద తప్పు చేసిందన్నారు. సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటన పయనిస్తుంటే చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయం చేస్తుందన్నారు. కెసిఆర్ ఎన్నికల సందర్భంగా పెట్టిన మేనిఫెస్టో చూసి కాంగ్రెస్ పార్టీ అయోమయ స్థితిలో పడిందన్నారు. కెసిఆర్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతించడంతో మరోసారి కూడా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో గెలవబోతుందని తలలు పట్టుకుంటున్నారన్నారు. ఎలాగైనా సంక్షేమ పథకాలను ఆపాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, వీటన్నిటిని ప్రజలు తీక్షనంగా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో మూడోసారి కూడా తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు రవీందర్ రావు, కౌన్సిలర్లు ఉమామహేశ్వర్, కేశిరెడ్డి లావణ్య, మారెపల్లి సుశీల, అపరాద ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

గంగుల బంధువులు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికే కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

- నాణ్యతా ప్రమాణాలపై న్యాయ విచారణ జరపాలి
- నాసిరకం బ్రిడ్జిల్లాగానే బిఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోబోతోంది
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26, (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్ బంధువులు, కాంట్రాక్టర్లకు ప్రజా ధనాన్ని దోచిపెట్టడానికే కరీంనగర్ శివారులో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగించినట్లుగా కనిపిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. కేబుల్ బ్రిడ్జిని ప్రారంభించి సంవత్సరం పూర్తికాకముందే పగుళ్లు ఏర్పడడం, కృంగిపోవడం, రోడ్డు చెడిపోవడం, మానేరు రివర్ ఫ్రంట్ లో చెక్ డ్యాములు కొట్టుకపోవడం లాంటివి రాష్ట్ర ప్రభుత్వానికి కనిపంచడం లేదా అని ప్రశ్నించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే బ్రిడ్జిలు ఏ విధంగా కూలిపోతాయో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ కూలిపోక తప్పదన్నారు. నాణ్యతా లోపాలతో కూడిన కేబుల్ బ్రిడ్జి పనుల విషయమై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని కేబుల్ బ్రిడ్జిని గురువారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, నర్సింహా, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామిలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ కరీంనగర్‌లో నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని చూస్తుంటే పైన పటారంలోన లొటారంలాగా ఉందని విమర్శించారు. పైపై మెరుగులతో నిర్మాణం చేపట్టి అందంగా సుందరీకరణ చేసామని గొప్పలు చెప్పుకోవడం తద్వారా ఎన్నికల్లో లబ్ది పొందాలని మోసపూరితంగా వ్యవహరించారన్నారు. కేబుల్ బ్రిడ్జిని చూస్తుంటే కెసిఆర్, కెటిఆర్ తెల్ల జుట్టుకు నల్ల రంగు వేసుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీలో భాగంగా సుందరీకరణ పేరుతో మంత్రి గంగుల కమలాకర్ కు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్న పనులు కనబడడం లేదా అని ప్రశ్నించారు. కేబుల్ బ్రిడ్జిని ప్రారంభించిన కేటీఆర్ కరీంనగర్ నగరాన్ని సుందర నగరంగా గంగుల కమలాకర్ తీర్చిదిద్దుతున్నాడని కేబుల్ బ్రిడ్జి ప్రారంభ సందర్భంగా చెప్పాడని, ఇదేనా సుందరమని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికే ఉందని, ఇలాంటి నాసిరకం పనులను చేస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ నాణ్యత ప్రమాణాలపై సమగ్రమైన విచారణ జరిపించి సదరు కాంట్రాక్టర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, బండ రాజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని తిరుపతి, పైడిపెల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, నలువాల సదానందం, బామండ్లపెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, మచ్చ రమేష్, కంది రవీందర్ రెడ్డి, బూడిద సదాశివ, సీపీఐ, ఏఐటీయూసీ మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏ ఐవైఎఫ్ నాయకులు కొట్టే అంజలి, తంగేళ్ల సంపత్, మామిడిపెల్లి హేమంత్, నునవాత్ శ్రీనివాస్, న్యాలపట్ల రాజు, కనకం నరేష్, కాల్వ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం.. యువకుడి అరెస్టు

తిమ్మాపూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ చౌరస్తాలో గురువారం టాస్క్ ఫోర్స్, ఎల్ఎండీ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఓ యువకుడి వద్ద గంజాయిని పట్టుకున్నారు. ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాలప్రకారం అల్గునూర్ చౌరస్తాలో స్కూటీ పై ప్రయాణిస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్, ఎల్ఎండీ పోలీసులు తనిఖీలు చేయగా స్కూటీలో కిలో 265 గ్రాముల గంజా యిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన యువకుడు అలుగునూర్ కు చెందిన బట్టు అఖిల్(25) గా గుర్తించారు. నిందితుడు గత కొన్ని నెలలుగా అల్గునూర్, ఎల్ఎండీ కాలనీ, తిమ్మాపూర్ తోపాటు చుట్టు పక్కన గ్రామాల్లో స్కూటీపై తిరుగుతూ గంజాయి విక్రయం చేస్తున్నాడు. ఆంధ్రలోని సీలేరు ప్రాంతానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేస్తూ అధిక ధరకు యువతకు విక్రయిస్తున్నాడు. మధ్యాహ్నం పక్కా సమాచారం మేరకు స్కూటీని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైనట్లు, గంజాయిని స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి, స్కూటీ, గంజాయితో పాటు నిందితుడిని ని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్సై సాంబమూర్తి, ఎల్ఎండీ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

తిమ్మాపూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు, రుణమాఫీ వంటి రైతు సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కోరుతూ జాతీయ ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంపై నిరసనగా గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలు హాజరై నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధాన విధానాల అవలం బిస్తుందని, రైతు బంధు, రుణమాఫీ వంటి రైతు సంక్షేమ పథకాలను నిలిపివేయాలని జాతీయ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారాడని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 9 ఏళ్ల నుంచి రైతుల పెట్టుబడి సాయం అందిస్తుంది. ఇది కొత్తగా ఇచ్చేది కాదని, దీనిపై ఈసి కి ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతి రేకమని, రాబోయే అసెంబ్లీ ఎలక్షన్ లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు, సర్పంచ్ రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైసీపీ ల్యాగల వీరారెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 26, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ గ్రామం హనుమాజీపేటలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకాన్ని అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే నక్క వాగు బ్రిడ్జి నిర్మాణంపై అధికార పార్టీ నాయకులు మోచేతికి బెల్లం పెట్టి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని మండిపడ్డారు. ఒక్క అవకాశం ఇచ్చి మీ ప్రాంత ముద్దుబిడ్డగా తానను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపించి ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా నియోజకవర్గంలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో చేరికలు జరిగాయి. ఇతర పార్టీ నుండి యువకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గడపగడప తిరుగుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల మేనిఫెస్టోను ప్రజలకు విన్నపించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులభరణం శ్రీనివాస్, బొల్లారం, హనుమాజీపేట ఎంపీటీసీ శ్యామల గోవర్ధన్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, సెల్ అధ్యక్షుడు రొడ్డి రాజు, తిరుపతి రెడ్డి, రమేష్, శంకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, మల్లేశం, రమణారెడ్డి, అజ్జు భాయ్, విక్కుతి ఎల్లా గౌడ్, లతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన కానిస్టేబుల్‌పై సిపి సుబ్బారాయుడు సస్పెన్షన్ వేటు వేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గంగాధర పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మహమ్మద్ ఇలియాజ్ ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం నర్సింగపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద స్టాటిక్ సర్వేలెన్స్ టీం లో విధుల్లో నియమింపబడ్డాడు. అధికారుల ఉత్తర్వులు పాటించకుండా, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన నేపథ్యంలో ఇలియాజ్‌ను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం సుబ్బారాయుడు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైంది

బెల్లంపల్లి, అక్టోబర్ 26 (మనం న్యూస్) : బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ కార్యక్రమాలను రద్దు పరచాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత వ్యాఖ్యానించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతు బంధు, వ్యవసాయానికి ఇస్తున్న 24గంటల ఉచిత విద్యుత్తు పథకాలను నిలిపివేయాలని, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేయడం సిగ్గు చేటన్నారు. సంక్షేమ పథకాలకు అడ్డుపడుతోన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, టిఆర్ఎస్వి నాయకులు బడికల శ్రావణ్, గెల్లి రాజలింగు, గోశిక రమేష్, నెల్లి రమేష్ పాల్గొన్నారు.

నేడు ప్రజా ఆశీర్వాద సభ

- హాజరు కానున్న సిఎం కేసీఆర్
- గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం తలపెట్టిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కోరారు. గురువారంమహబూబాబాద్ జిల్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో బహిరంగ సభ ప్రాంగణం, హెలిపాడ్ ఏర్పాట్లను శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, ఎంపీ మాలత్ కవిత, బీఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి లతో కలసి మంత్రి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సాగు, తాగు, సంక్షేమ రంగాలను సమానంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసిఆర్ దని, పాత పథకాలను కొనసాగిస్తూనే కొత్తగా కీలక పథకాలను కేసిఆర్ మ్యానిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశామన్నారు. అనేక అభివృద్ధి పనులు కొనసాగింపులో ఉన్నాయని,పదేళ్లకు ముందు మానుకోట ఇప్పటి మానుకోట వ్యత్యాసం మన అనుభవంలో తెలుస్తుందన్నారు. తండాలను గ్రామపంచాయితీలుగా చేశామని, 6 శాతం ఉన్న రిజ్జేష న్లను 10 శాతానికి పెంచామని,పథకాల లబ్ధిదారులంత బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.సీఎం కేసిఆర్ ను మరోసారి ఆశీర్వాదించి, శంకర్ నాయక్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు.మేము అభ్యర్థులను ప్రకటించి..ప్రజాక్షేత్రంలో ముందు ఉన్నామన్నారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మాత్రం సీట్ల కోసం కొట్లడుకుంటున్నాయన్నారు.ప్రతిపక్షాలు సీట్లు పంచుకునేలోగా మేము స్వీట్లు పంచుకోడానికి సిద్ధంగా వున్నామన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిరేవంత్ రైతులకు 3 గంటల కరెంటు కావాలన్న కాంగ్రెస్ కావాలో 24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు.2000 పింఛన్లు ఇస్తూ,ప్రజల నీటి కష్టాలు తీర్చి, బిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు ఇస్తున్నది కేసీఆర్ కదా అన్నారు.ఒకప్పుడు 200 పింఛన్లు ఉంటే, దాన్ని 2000 చేశామని. ఇప్పుడు 5000 పింఛన్ చేయబోతున్నామారు.. మహిళలకు 3 వేల రూపాయలు ఇవ్వబోతున్నామని, రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం, ఇవ్వబోతున్నామన్నారు. రైతు బీమా ద్వారా 5 లక్షలు ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో కేసీఆర్ బీమా ద్వారా లక్ష కుటుంబాలకు బీమా చేయబోతున్నామన్నారు..300 ఉన్న గ్యాస్ ధరను నేటి ప్రభుత్వాలు 1200 లకు పెంచాయి. సీఎం కేసీఆర్ 400 లకే గ్యాస్ ఇవ్వబోతున్నారన్నారు. రైతు బంధును అడ్డుకునేలా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ను బొందపెట్టాలని అన్నారు.కర్ణాటక తరహాలో ఇక్కడ అరాచక పాలన చేసేందుకు కాంగ్రెస్ తెలంగాణలో అబద్ధాలు చెబుతుందని,ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు గ్యారంటీ ఇవ్వాలి.2018 లో పట్టిన గతే బిజెపికి పడుతుందని హితవు పలికారు.బీఆర్ఎస్ ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు పేర్లు మార్చి, కాంగ్రెస్ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిందని అన్నారు.నేడు మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబాబాద్‌లో బిఆర్ ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు 70 వేల మంది హాజరు కానున్నారు. అందుకు సంబంధించి మండలాల వారిగా ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.ఇంటికొకరు చొప్పున పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కేసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలకు వ్యతిరేఖం.కాంగ్రెస్ నాయకులు సంక్షేమపతకాలు అమలు కాకుండా మోకాలు అడ్డు పెడుతున్నారని చెప్పారు.అమ్మ పెట్టేది పెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్లు కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. సమైక్య పాలనలో ఆగమైన రైతులకు బిఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తుందన్నారు. స్వరాష్ట్రంలో అన్ని విధాలుగా ఆదుకుంటూ వెన్ను దన్నుగా నిలుస్తుందన్నారు.రైతుల కష్ట నష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెట్టుబడి సాయాన్ని దశల వారీగా 16వేలకు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం గొప్ప విషయమన్నారు.యాసంగి పంటకు రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం దుర్మార్గపు చర్యలకు పాటుపడుతున్నారు అన్నారు.కాంగ్రెస్ నాయకులు రైతు వ్యతిరేకులు, రైతు ద్రోహులు వీరికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ చర్యలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు.ఎన్నికల్లో అమలు చేయలేని హామీలను ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోనూ గ్యారంటీ స్కీమ్ల పేరిట మోసం చేసేందుకు యత్నిస్తున్నదని.. ఇదంతా నమ్మి మోసపోవద్దని కన్నడ రైతులు కొడంగల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారాన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలుపుకోలేదని అన్నారు.ముందు కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో గ్యారెంటీ ఇవ్వండని అన్నారు.మీలో ఎవరు ముఖ్యమంత్రి అనే క్లారిటీ మీకే లేనప్పుడు మీ గ్యారెంటీలను ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు.కాంగ్రెస్ మాయ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని చెప్పారు. కెసిఆర్ కు మానుకోట పైన ప్రత్యేక ప్రేమ ఉందని, నేడు అభివృద్ధిలో మహబూబాబాద్ దూసుకుపోతుందని, మానుకోట ప్రజలు మేధావులు విద్యావంతులు, యువకులు మహిళా సోదరీమణులు వ్యాపారస్తులు ఆలోచిస్తరని అన్నారు. తెలంగాణలో అన్ని కులాల మాతాలవారికి అన్ని విధాలుగా అండగా నిలిచింది బీఆర్ఎస్ పార్టీ ఒకటేనని అన్నారు.మానుకోట గడ్డమీద గులాబీ జెండా ఎగరవేయడం కాయమని జోస్యం చెప్పారు. రేపటి బిఆర్ఎస్ విజయ సంకల్ప సభకు లక్షరాధికా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలి. కోరారు. ఈ కార్యక్రమంలో బీరవెల్లి భరత్ కుమార్, మహబూబ్ పాషా, మర్రి రంగారావు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఓఝీ రెడ్డి, ముత్యం వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, రిటర్నింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

మరిపెడ, అక్టోబర్ 26, (మనం న్యూస్): మరిపెడ మండల కేంద్రంలోని ఆర్.అండ్.బి అతిథి గృహాన్ని, తహశీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల అధికారి కె. శశాంక ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎన్నికల విధులలో పాల్గొనే ఉన్నత అధికారుల ఏర్పాట్లకు మరిపెడ కేంద్రంలోని ఆర్.అండ్.బి అతిథి గృహాన్ని తనిఖీ చేసి పనులను పర్యవేక్షించారు. జరుగుతున్న పనులను పర్యవేక్షించి ప్రహారీ గోడ నిర్మాణం, పెయింటింగ్, విద్యుత్, ఫర్నీచర్, డైనింగ్ హాల్, టైల్స్ తదితర పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసిల్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారికి సూచించారు. ఏర్పాట్లకు అవసరమైన వాటిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు నివేదికలు సమర్పించాలని అన్నారు.కార్యాలయాలలో ఎన్నికల విధులకు నియమించిన సిబ్బందికి మౌలిక వసతులపై ఆరా తీశారు. సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, వ్యయ పరిశీలన సిబ్బంది, స్టాటిక్ సర్వేలేయన్స్ సిబ్బంది, ఫీల్ సర్వేలేయన్స్ బృందాలు యొక్క పనితీరును, రికార్డుల స్టోరేజీ విషయాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవరించకుండ వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. కార్యాలయంలోని వరండాలో అవసరమైన వెలుతురుకు గాను విద్యుత్ ను ఏర్పాటు చేయాలని, కుర్చీలను ఏర్పాటు చేయాలని, త్రాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని అన్నారు. ఈ తనిఖీ లో తొర్రూరు ఆర్వో నరసింహారావు, పశు సంవర్ధకశాఖ అధికారి సుధాకర్, ఆర్.అండ్ బి.ఈఈ తానేశ్వర్, తహశీల్దార్ సైదులు, మరిపెడ మునిసిపల్ కమిషనర్ రాజ్ కుమార్, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

పాలకుర్తిలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

తొర్రూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్):బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గెలుపు కోరుతూ గురువారం తొర్రూరు పట్టణంలో ఇంటింటికి బీజేపీ గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగాబీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు.ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడం మరిచిపోయారు అని, ఎన్నికల్లో గెలవడానికి డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేస్తున్నారు అని తెలిపారు.కేంద్రం ఇస్తున్న నిధులు తానే తెచ్చానని గప్పాలు కొడుతూ మాయమాటలు చెప్పి పాలకుర్తి ప్రజలను మోసం చేస్తున్నాడని, ఎన్ని కుట్రలు పన్నినా ఈసారి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు బీజేపీని ఆదరించి అక్కున చేర్చుకుని ఆశీర్వాదం చేస్తారు అని తెలిపారు. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, చీకటి మహేష్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు,దొంగరి మహేందర్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, వివిధ మండలాల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, ఉపేందర్, నవీన్ రెడ్డి, బొమ్మనబోయిన సుధాకర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, శేఖర్, జలగం రవి,కాగు నవీన్, విజయ్ కుమార్, సంతోష్,నూకల నవీన్, అనిల్, శ్రవన్, నాగరాజు, సోమన్న, కొండ యాకన్న, గుండా సురేష్, శివ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్‌లో చేరిన పిడిఎస్‌యు మాజీ అధ్యక్షుడు దర్గయ్య

తొర్రూరు, అక్టోబర్ 26 (మనం న్యూస్): పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, బంజారా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య దర్గయ్య (జగన్) నాయక్ తెలంగాణ జన సమితి (టీజేఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిసాల రాజేష్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో గురువారం చేరారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలం కొల్లన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు, ఉద్యమకారుడు తమ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో నుంచి పదవి అప్పజెస్తామన్నారు. దర్గయ్య మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా విద్యార్థి సమస్యలతో పాటు వివిధ సమస్యలపై అనేక పోరాటాలు చేశానన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ జన సమితి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీ తీరు మార్చుకోవాలి

- ఎమ్మెల్యే రెడ్యా నాయక్

మరిపెడ, అక్టోబర్ 26(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజల చేత తగిన గుణపాఠం తప్పదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ హెచ్చరించారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి పూడి నవీన్ రావు అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చే రైతు బంధు ఆపాలని, కేంద్ర ఎన్నికల కమిషన్ ను కాంగ్రెస్ లీడర్ లు కలవడం పట్ల బీఆర్ ఎస్ ఎమ్మెల్యే రెడ్యా ఆగ్రహం.వ్యక్తం చేశారు. మాజీ పిసిసి చీఫ్ ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ లీడర్‌లు రైతులకు రైతు బందు ఆపాలని, కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కలిశారని,రైతుల పట్ల చిత్త శుద్ధి లేదని అన్నారు. రాష్ట్రంలోని 65 లక్షల మంది రైతులకు పంట పెట్టు బడి,24 గంటల కరెంటు, రైతు భీమా ఇస్తు రైతులను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.. కానీ కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రాంత రైతాంగం పట్ల చిత్త శుద్ధి లేదన్నారు. ఎలక్షన్ కమిషన్ పాత సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్ నాయక్ ,కృష్ణ, దుస్సా నరసయ్య పాల్గొన్నారు

ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు పక్కాగా రికార్డు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి) : ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు పక్కాగా రికార్డు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్‌తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం.సి.సి నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల కోడ్ నియమాలను పాటిస్తూ ప్రచారాల యొక్క అనుమతులపై రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, ఇంటింటి ప్రచారాలు, బైక్ ర్యాలీలు యొక్క ఖర్చుల వివరాలను ఫీల్ లెవల్ అధికారులతో, విజిలెన్స్ నోడల్ అధికారులతో పక్కాగా రికార్డు చేయించాలని, పోలీసు అధికారులు ద్వారా అనుమతులు ఏమైనా ఉంటే వాటిపై అదేవిధంగా సువిధ ద్వారా ఇచ్చే అనుమతుల యొక్క షెడ్యుల్ వివరాలు నోడల్ అధికారులు సిబ్బందితో ఆధారాలతో ప్రతీ రోజు రికార్డు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, వ్యయ పరిశీలక నోడల్ అధికారి ఖుర్షీద్, సహాయ వ్యయ పరిశీలక అధికారులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ నోడల్ అధికారులు ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో 'రావు'ల కోటలకు 'రెడ్డి'ల బీటలు పారేనా?

- ఓటమి ఎరుగని నేతకు ఎదురే లేదా
- నియోజకవర్గంలో 'రెడ్డి'లు గెలిచిన చరిత్ర లేదా
- చరిత్ర తిరగరాస్తామంటున్న రెడ్డి నాయకులు
- పాలకుర్తిలో 'సోమన్న' ఆశీస్సులు ఎవరికి

పెద్దవంగర, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రత్యేక నియోజకవర్గం చెన్నూరు పేరు చెబితేనే రాష్ట్ర ప్రజల ఆసక్తికర విషయాలు గుర్తుకు వస్తాయి. 1957 నుండి మొదలుకొని 2018 వరకు రావుల సామ్రాజ్యమే పాలిస్తున్నది. చరిత్ర లిఖించిన నెమరుగొమ్ముల 'యతిరాజారావు',1962లో నెమరు రాజకీయ ఆరంగేట్రం చేసి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు, 1967లో తన భార్య విమలా దేవిని గెలిపించాడు, 1972లో మాత్రం విమలాదేవిపై కుందూరు మధుసూదన్ రెడ్డి గెలిచి రెండున్నర సంవత్సరాలు మాత్రమే పదవిలో కొనసాగి తర్వాత వచ్చిన బైఎలక్షన్‌లో మళ్లీ యతిరాజారావే గెలిచి నిలిచాడు. 1975 నుండి 1994 వరకు యతిరాజరావు ఆరుసార్లు గెలిచి రెండుసార్లు మంత్రిగా పనిచేసి ఏకచిత్రాధిపత్యంగా పాలించాడు. 1999లో తన పెద్ద కుమారుడు డాక్టర్ సుధాకర్ రావును ఎమ్మెల్యేగా గెలిపించాడు. తర్వాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా చెన్నూరు కాస్త పాలకుర్తి నియోజకవర్గంగా మారింది. 2004 నుండి 2023 వరకు కూడా మళ్లీ వెలమ సామాజికవర్గానికి చెందిన నేతలే పాలిస్తున్నారు.

పాలకుర్తి దయన్నదేనా?

పాలకుర్తి నియోజకవర్గంలో 2009, 2014 లో జరిగిన ఎన్నికలలో టిడిపి తరపున ఎర్రబెల్లి దయాకర్ రావు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 తర్వాత టిఆర్ఎస్ లో చేరి 2018లో టిఆర్ఎస్ నుండి గెలుపొంది మంత్రిగా పనిచేస్తున్నారు. 2023లో పాలకుర్తి ప్రజలు మరొకసారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తారని, ఓటమి ఎరుగని నన్ను ఓడించే సత్తా ఎవరికి లేదని రావులను తట్టుకునే శక్తి యుక్తులు ఉన్న నాయకులు లేరని, పాలకుర్తి గడ్డ 'దయన్న' అడ్డా అని టిఆర్ఎస్ నాయకులు ధీమాతో ఉన్నారు.

చరిత్ర సృష్టిస్తామంటున్న రెడ్డి నాయకులు

ఓటమి ఎరుగని నేతగా చెప్పుకుంటున్న దయాకర్ రావును ఓడించి చరిత్ర తిరగరాయడమే లక్ష్యంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కంకణ బద్దులయ్యారని, అటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇటు బిజెపి పార్టీ నాయకులు పనిచేస్తున్నారు. పాలకుర్తిలో మూడుసార్లు గెలిచి నాలుగో సారి గెలుపు కోసం తహతహలాడుతున్న దయాకర్ రావుకు అభివృద్ధి జరగని గ్రామాలు ఎన్నో నియోజకవర్గంలో ఉన్నాయని కనపడుతలేవా అని, మూడుసార్లు అవకాశం ఇచ్చినా కూడా అభివృద్ధి జరగలేదంటే దానికి కారణం ఎవరో ప్రజలకు తెలుసని కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు అంటున్నారు. ఈ పాలకుర్తి మూడు ముక్కలాటలో గెలుపు ఎవరిదో ఏ పార్టీ నాయకులు గెలుస్తారో ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో, స్థానికులవైపా లేకపోతే స్థానికేతరుల వైపు మొగ్గుచూపి చరిత్రను సృష్టిస్తారో, ఆ పాలకుర్తి సోమన్న దయ ఏ పార్టీ నాయకుల వైపు ఉంటుందో తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

ముదిరాజులకు అండగా సీఎం కేసీఆర్

- రాజకీయంగాను ముదిరాజులకు సముచిత ప్రాధాన్యం
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

తొర్రూరు, అక్టోబర్ 26, (మనం న్యూస్): ముదిరాజ్ సామాజిక వర్గానికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ అన్నారు. తొర్రూరుతో పాటు పలు ప్రాంతాల ముదిరాజ్ నాయకులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముదిరాజులను ప్రగతి పథంలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘ నాయకులు మంత్రి కేటీఆర్‌కు తెలిపారు. 119 నియోజకవర్గాల్లో ముదిరాజుల మద్దతు బీఆర్ఎస్‌కు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.354 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని, రూ.45 కోట్లతో 54 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేసిందన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా 4 లక్షలకు పైగా ముదిరాజులు, మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు.సుమారు రూ. 26 వేల కోట్ల సంపద సృష్టి జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ. 7.60 కోట్లతో 784 అధునాతన ఫిష్ మార్కెట్లు ఏర్పాటయ్యాయని, ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. కోకాపేటలో 5 ఎకరాల విస్తీర్ణంలో 5 కోట్లతో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించారని, 18 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యకార సభ్యత్వం, ఏటా ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రమాద బీమా రూ. 6 లక్షలకు పెంచిందని, 3 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లతో నూతన ముదిరాజ్ మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసిందన్నారు. మహిళా మత్స్యకారులకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ.7.5 కోట్లు ఇచ్చిందని, కేవలం కేసీఆర్ పాలనతోనే ఇదంతా సాధ్యమైందనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ పార్థివదేహానికి నివాళి

పెద్దవంగర, అక్టోబర్ 26, (మనం న్యూస్): పెద్ద వంగర మండలం ఆర్సి తండాలో మాజీ ఎంపీటీసీ జాటోత్ వెంకన్న సోదరుని కుమారుడు జాటోత్ శంకర్ అనారోగ్యంతో మృతిచెందగా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు హ్డేమాని, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహణకు అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు
- ఎన్నికల విధుల పట్ల అధికారులకు అవగాహన

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): ఎన్నికల సంఘ నియమ నిబంధనలకు అనుకుణంగా ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఎన్నికలు పారదర్శకంగా నిర్వహణకు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, నియోజకవర్గపరిధిలోని మాస్టర్ ట్రైనర్లుకు, మండల విద్యాశాఖ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ సమయంలో తేది, సమయం, రన్నింగ్ సీరియల్ నంబర్ నమోదులు చేయాలని చెప్పారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు అవగాహన కొరకు డాక్యుమెంట్లు, చెల్లిస్తు ఇవ్వాలని చెప్పారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్లు దాటి అనుమతి లేదని, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని చెప్పారు. ఉద్యోగజీవితంగా భాగంగా ఎన్నో విధులు నిర్వహిస్తుంటామని కానీ ఎన్నికల విధులు ఎంతో ప్రాధాన్యమైనవని చెప్పారు. ఎన్నికల సంఘం జారీ చేసిన విధి విధానాలకు లోబడి మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఎప్పటికపుడుఎన్నికల సంఘం జారీ చేస్తున్న ఆదేశాలను పాటించాలని, సొంత నిర్ణయాలను తీసుకోవద్దని చెప్పారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మూడు దశల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బంది ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులునిర్వహించు శిక్షణా తరగతులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపులు ఉండవని చెప్పారు. ఈనెలాఖరు వరకు యంగ్ ఓటర్లు నూతన ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉన్నందున నియోజకవర్గాల్లోనమోదుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోమహిళలకు, యువతకు, దివ్యాంగ ఓటర్లుకు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సురక్షితమైన, పారదర్శకమైన సీక్రెట్ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వినియోగంపై స్పష్టమైన, సమగ్ర అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎన్నికల సంఘం కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి మౌలిక సదుపాయాలుండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలకు తావులేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటలో ఎలాంటి ఉల్లంఘనలు జరుగకుండా సిబ్బందిస్నేహపూర్వకంగా ఉండాలని చెప్పారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సాయిక్రిష్ణ, కిరణ్ కుమార్ ఎన్నికలవిధులపై పవర్పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాసరావు, డిఆర్డీఓ రవీంద్రనాథ్, కొత్తగూడెం, భద్రాచలం రిటర్నింగ్ అధికారులు శిరీష, మంగీలాల్, అన్ని మండలాల తహసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన సమస్యల ప్రస్తావనేది

- పట్టణంలో డంపింగ్ సమస్య పరిష్కారం అవుతుందా...?
- 5 పంచాయితీ పంచాయతీల విలీనం జరిగేనా....!
- ప్రాజెక్టుల సమస్యలపై నోరు మెదపని పార్టీలు

భద్రాచలం, అక్టోబర్ 26, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవటం లేదు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పరిష్కారం చేయని కారణంగా భద్రాచలం పట్టణం అనేక సమస్యలతో సతమతమవుతోంది. పట్టణంలో సేకరించిన చెత్తను వెయ్యటానికి డంపింగ్ యార్డ్ లేక చాలా ఇబ్బంది నెలకొంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత భద్రాచలం మండలంలో ఉన్న పురుషోత్తపట్నం, గుండాల ఎట్టపాక, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం పంచాయతీలు ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో విలీనం చేయబడ్డాయి. దీంతో భద్రాచలం పట్టణంలో గ్రామపంచాయతీ సేకరించిన చెత్తను డంపింగ్ చేయటానికి స్థలం లేక గోదావరి ఒడ్డున డంపింగ్ చేస్తున్నారు. దీని వలన గోదావరి నది కలుషితం అవటంతో పాటు, చెత్తను తగలబెట్టినపుడు వచ్చే పొగ వలన చుట్టుపక్కల కాలనీలా ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. డంపింగ్ సమస్య తీరాలంటే ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఆ ఐదు పంచాయతీలను భద్రాచలంలో మళ్లీ కలపాలనే ప్రధాన డిమాండ్ పట్టణంలో నెలకొంది. ఈ ఎన్నికల సమయంలో ఈ సమస్యను ఏ పార్టీ పరిష్కరిస్తుందో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ 5 పంచాయతీలను తెలంగాణలో మళ్లీ కలిపితే భద్రాచలం పట్టణం అభివృద్ధి దిశగా కొనసాగుతుంది. అంతేకాకుండా పట్టణంలో గోదావరి వరద వలన కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, రామాలయం ప్రాంతం, ముదిరాజ్ బజార్, సుభాష్ నగర్ కాలనీలు వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరకట్ట పొడిగించి, ఎత్తు పెంచినట్లయితే పట్టణానికి వరద ముప్పు తప్పుతుందని,ఆ సమస్య ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు పరిష్కారం చేస్తాం అని హామీ గట్టిగా ఇవ్వలేకపోతున్నాయి. నియోజవర్గంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి గురించి పట్టించుకున్న నాధుడే లేడు. దుమ్ముగూడెం మండలంలోని ప్రాగడవల్లి ప్రాజెక్టు, చర్ల మండలంలోని వద్దిపేట చెక్ డాం నిర్మాణం, తాలిపేరు ఆధునికీకరణ, వెంకటాపురం మండలంలో పాలెం వాగు ప్రాజెక్ట్ ఆధునికీకరణ, వాజేడు మండలంలోని గుండ్లవాగు ప్రాజెక్టు కోసం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కానీ ఒక్క ఎకరాకి నీరు అందించిన దాఖలాలు లేవు. మోడీకుంటా ప్రాజెక్టు కోసం హామీల మీద హామీలు ఇస్తున్నారే తప్ప ఇంతవరకు ఈ ప్రాజెక్టు కోసం ఒక్క పునాదిరాయి కూడా వెయ్యలేదు. సర్వేల పేరుతో సంవత్సరాల కొద్ది కాలయాపన చేయడం తప్ప, ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎలాంటి చర్యలు ఈ 10 సంవత్సరాల్లో జరగలేదు. భద్రాచలం నియోజకవర్గం వ్యవసాయదార ప్రాంతం. భద్రాచలం నుంచి వాజేడు వరకు ఒక్క ప్రాజెక్టు సరైన పరిష్కారం చూపకుండా ఏళ్లు గడుస్తున్నప్పటికీ రైతన్నకి సంబంధించిన సమస్యలు ఈ ప్రాంతంలో ఏ ఒక్కటి అమలకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ సమస్యలపై ప్రజలకు స్పష్టమైన హామీలు ఇచ్చి ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరించాలి. గెలిచిన అభ్యర్థి వీటిని సంవత్సరం కాలంలోనే పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీలు ఇవ్వకుండా, ఎంతవరకు కొన్ని పథకాలని ప్రచారం చేయటం సరైనది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం చేస్తున్నారు.

మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- టిఆర్ఎస్ లోక్సభ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

దమ్మపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్): అశ్వారావుపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ లోక్సభ పక్ష నాయకులు, ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేట గ్రామంలో మల్లారం శివారు మామిడి తోటలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ నామతో పాటు ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు మంత్రి కాదని, చేతల మంత్రి అని ఆయన అన్నారు. అలాగే దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. అడిగిందే తడువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్ల రూపాయలు అశ్వారావుపేట నియోజకవర్గానికి అందజేశారని వాటితో దమ్మపేటకు, అశ్వారావుపేటకు, అన్నపరెడ్డిపల్లికి, ములకలపల్లి మండలాలకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద పడకల ఆసుపత్రిని అశ్వారావుపేటకు మంజూరు చేశామన్నారు. నాకు ఓట్లు వేసిన మీకు రుణం తీర్చుకోవడానికి నియోజకవర్గ అభివృద్ధి చేయడానికి పార్టీ మారానని అది కూడా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుమతితోనే బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేరి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, దీంతో మీరు ఆలోచించుకొని ఓటు వేయాలని కోరారు. మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవకాశమివ్వాలని కోరారు. తదనంతరం నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మచ్చలేని వ్యక్తి అని, ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా అందర్నీ పార్టీలకు అతీతంగా అందర్నీ కాపాడుకుంటూ వస్తున్నారని అలాంటి వ్యక్తికి మరొకసారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దొడ్డకుల రాజేశ్వరరావు దిశ కమిటీ అధ్యక్షులు గారపాటి సూర్యనారాయణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే అబ్బా అలీ టౌన్ ప్రెసిడెంట్ యార్లగడ్డ బాబు వైస్ సర్పంచ్ దారా యుగంధర్ అంకత ఉమామహేశ్వరరావు రావుల శ్రీనివాసరావు దేవరపల్లి అజయ్, మాజీ ఎంపీపీ అల్లం వెంకమ్మ ఎస్కె బుడే తదితరులు పాల్గొన్నారు.

కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, (మనంప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గంలో బిఎస్పీని ఆశీర్వదించి గెలిపిస్తే కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రజలకు హామీనిచ్చారు. గురువారం 'మన కొత్తగూడెం-మన కామేష్' కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ఏరియాలో గురువారం ఎర్రా కామేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపిస్తామని, పట్టణంలో రద్దయిన 817, 727 సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్లు పునరుద్ధరిస్తామని హామీనిచ్చారు.పాల్వంచ మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో షాపు,షాపుకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు పట్టణానికి మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని నన్ను గెలిపిస్తే న్యాయపరమైన సమస్యలను ఛేదించి పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని,అదేవిధంగా పట్టణ ప్రజలకు గుదిబండగా మారిన సర్వే నంబర్ 817,727,999,444 తదితర సర్వే నంబర్ల రిజిస్ట్రేషన్ లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.గత 20 ఏళ్లుగా ఏ నాయకుడు గెలిచినా పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచకు ఒక కొత్త పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని,ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.తనను గెలిపిస్తే యువతకు కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు మండల,పట్టణ కేంద్రాలలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు పొందడానికి శిక్షణ ఇస్తామని తెలిపారు.గత 15 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తుందని నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తన గెలుపు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ముందుగా రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ దొర,పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు కేసుపాక వెంకటరమణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి,కోలా మల్లికా తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర అధికారుల సహకారంతో చెక్పోస్ట్ ఏర్పాటు

భద్రాచలం, అక్టోబర్ 26, (మనం న్యూస్): రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బోర్డర్ కో - ఆర్డినేషన్ మీటింగ్ సారపాక ఐటిసి పేపర్ బోర్డ్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్కారీ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గర్ రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల సహకారంతో తెలంగాణలోకి మద్యం,నాటు సారాయి,గంజాయి లాంటి మత్తు పదార్థాలు దిగుమతి కాకుండా చర్యలు తీసుకోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అదేవిధంగా తాత్కాలిక బోర్డర్ చెక్ పోస్టుల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న చెక్ పోస్టులను బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పొరుగు రాష్ట్రాల అధికారులతో కలిసి సరిహద్దు ప్రాంతాలలో ఉమ్మడి దాడులు నిర్వహించి ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, సుక్మా జిల్లా ఎక్సైజ్ అధికారి గజేందర్, కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరం చంద్, భద్రాచలం ఎస్హెచ్ఓ రహిమున్నిసా బేగం, పాల్వంచ ఎస్హెచ్ఓ గురునాథ్ రాథోడ్, జంగారెడ్డి గూడెం ఎస్సిబిఎస్హెచ్ఓ శ్రీనివాసరావు, చింతూరు వంశీ కృష్ణ, కుంట సమర్థ్, కొత్తగూడెం డిటి నాగేశ్వరరావు, యస్ ఐ గౌతమ్, చెక్ పోస్ట్ యస్ఐ రతన్ ప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన ఏఎస్పీ

భద్రాచలం, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఎంతోమంది పోలీసుల ప్రాణత్యాగాలకు గుర్తుగా అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) నిర్వహించడానికి కారణమని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.ఎోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) పురస్కరించుకుని గురువారం భద్రాచలం ఏరియా ఆసుపత్రి లో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అధ్వక్షతన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.భద్రాచలంలో విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి స్వయంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ రక్తదానం చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల నుండి పోలీస్ సిబ్బంది, ప్రజలు,ముఖ్యంగా భద్రాచలం పట్టణ ప్రజలు, యువకులు తదితరులు ఇలా 50 మందికి పైగా పాల్గొని రక్త శిబిరాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో గల రక్తనిధి కేంద్రాన్ని ఆయన పరిశీలించిఎన్ని విధాలుగా రక్తాన్ని శుద్ధి చేస్తారు,రక్తదానం వలన కలిగే ఉపయోగాలు, తదితర అంశాలను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం వల్ల భద్రాచలం నియోజకవర్గంతో ఉన్న తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు మరికొంత మంది రోగులకు రక్తం అవసరం ఉంటుంది .కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సమయంలో ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, అలా చేయడం అందరికీ శుభ పరిణామం అని తెలిపారు. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమని కొనియాడారు.ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి ఎంతగానో సహకరించిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, టౌన్ ఎస్ఐలు మధుప్రసాద్, పివీఎన్ రావు, సిబ్బంది, బ్లడ్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు జిందా, కొప్పుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి గడపగడపకి బిఆర్ఎస్ ప్రచారం

ఆళ్లపల్లి, అక్టోబర్ 26, (మనం న్యూస్): బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ మండల పరిధిలోని ముత్తాపురం, అనంతోగు, ఆళ్లపల్లి బూత్లలో గురువారం ఇంటి ఇంటికి గడపగడపకి ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ మ్యానుపోస్టు మరియు వాల్ పోస్టర్లను, బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించరు. అనంతరం వాటిని పలుచోట్ల అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జ్ భవాని శంకర్, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సొసైటీ చైర్మన్ రామయ్య టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు మండల నాయకులు ఖయ్యూం, ప్రవీణ్, వెంకటేష్, రమేష్, అనిల్, రఘుబాబు, రాంబాబు, భద్రం, సైదులు, భాస్కర్, లక్ష్మయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- పోలీసు అమరవీరుల సంస్మరణలో ఉత్సాహంగా పాల్గొన్న యువత
- ప్రజల నుండి మంచి స్పందన రావడం చాలా సంతోషం
- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, (మనంప్రతినిధి): పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల వారీగా గురువారం రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేశారు. కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హా ల్లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. పోలీస్ అధికారులు సిబ్బందితో పాటు స్థానికులు మరియు యువకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా రక్తదాన శిబిరంలో సుమారుగా 120 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయిమనోహర్ మాట్లాడుతూ, దేశంకోసం తమ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా ఎస్పీ సూచనలతో చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన రావడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చని, రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మన శరీరాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అరటిపండ్లు, పండ్ల రసాలలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్సి సిఐ నాగరాజు, సిఐలు పెద్దన్నకుమార్, కరుణాకర్, రమేష్, మురళి ఆర్ఐలు రవి, సుధాకర్, నరసింహారావు మరియు సబ్ డివిజన్లోని ఎస్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): నవంబర్లో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలనీ కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారీ కె.శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ దాఖలు ప్రక్రియ స్క్రుటినీ ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపు విధి విధానాలపై రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు నామినేషన్ ప్రక్రియ స్క్రుటినీ, ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలన్నారు. నామినేషన్ దాఖల సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకోవాలి అన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ ఫారం అభ్యర్థులు సమర్పించేలా చూడాలన్నారు. నామినేషన్ల స్క్రూటీనీ రిటర్నింగ్ అధికారి మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్వోలు ఎల్.అలివేలు, నరసింహారావు, ఎలక్షన్ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

సూర్యాపేట, అక్టోబర్ 26, (మనం న్యూస్): ధాన్యం కొనుగోలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకటరెడ్డితో కలిసి మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 285 కొనుగోలు కేంద్రాల ద్వారా 41555 9 ఎంటిఎస్ ధాన్యం కొనుగోలుకు కాను అన్ని ఏర్పాట్లు సిద్దాంతం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు కాను అన్ని ఏర్పాట్లు సిద్దాం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలను మిల్లులకు ట్యాగింగ్ చేయడం జరిగిందని రేపటి నుండి కొనుగోలు మొదలవుతుందని కలెక్టర్ తెలిపారు. సీఎంఆర్ బాగా పెండింగ్లో ఉన్న 21మిల్లుల పర్యవేక్షణకు ఏడుగురు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్డీవో కిరణ్కుమార్, జడ్పీ సీఈవో సురేష్కుమార్, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమనర్సయ్య, డీఎస్ఓ మోహన్బాబు, డీఎం సివిల్ సప్లై ఆర్డీ వెంకటరెడ్డి, వ్యవసాయ అధికారి రామారావునాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్తేరు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, ఇడి ఎస్సీ కార్పోరేషన్ శిరిష, డీఎం

మార్కెటింగ్ శర్మ, మిల్లర్లు యాజమాన్యులు లారీ కాంట్రాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సొంత గూటికి చేరనున్న సంతోష్కుమార్

- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరికకు రంగం సిద్ధం

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26, (మనం న్యూస్): మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్కుమార్ బిఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరేందుకు రంగం సిద్ధమైంది. రానున్న రెండు, మూడు రోజుల్లో ఆయన సొంత గూటికి చేరనున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా గతం లో పార్టీలో కీలకంగా వ్యవహరించిన సంతోష్కుమార్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా సొంత క్యాడర్తో పాటు అభిమానులను కలిగి ఉన్నారు. గత ఎన్నికల అనంతరం ఆయన కాంగ్రెస్ను వీడి బిఆర్ఎస్లో చేరారు. తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలతో ఇటీవల ఆయన బిఆర్ఎస్ను వీడి, స్తబ్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్లో చేరుతారని, బిజెపిలో చేరనున్నారని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలువనున్నారనే పలు రకాల వార్తలు వెలువడ్డాయి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అందరికీ సుపరిచితులుగా, ప్రధానంగా అధిక సంఖ్యలో ఓట ర్లున్న మైనార్టీ వర్గంతో సంతోష్కుమార్కు మంచి సాన్నిహిత్యముంది. ఈ నేపథ్యంలో బిజెపికి చెందిన కీలక నేతలు కూడా ఆయనను తమ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు సాగించారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే చేరేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో పాటు పార్టీ అధిష్టానం ఆయన చేరిక పట్ల సానుకూలత వ్యక్తం చేసింది. దీంతో ఆయన కాంగ్రెస్లో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈ సందర్భంగా సంతోష్కుమార్ మాట్లాడుతూ తాను ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీలో తిరిగి చేరడం లేదని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ విజయం సాధించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

చెక్ పోస్ట్ల వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- ఇప్పటి వరకు జిల్లాలో రూ.40.54 స్వాధీనం
- ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, అక్టోబర్ 26, (మనం న్యూస్): సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో వేములవాడ పరిధిలోని ఫాజుల్ నగర్ చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ను పరిశీలించారు. ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను పగడ్బందీగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు జిల్లాలో 40లక్షల 54వేల 585 రూపాయలు స్వాధీనం చేసుకోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

నస్పూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పోలీస్ బలగాలు గురువారం నస్పూర్లోని జీటీ హాస్టల్ నుండి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల రూరల్ సిఐ టి.సంజీవ్ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ముగిసే వరకు కేంద్ర బలగాలు పర్యవేక్షిస్తాయని ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిసి నస్పూర్ ఎస్ఐ ఎం. రవికుమార్, అదనపు ఎస్ఐ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఎన్నికల పట్ల నమ్మకాన్ని కలిగించేందుకే ఫ్లాగ్ మార్చ్

- డిసిపి లక్ష్మీనారాయణ

జమ్మికుంట, అక్టోబర్ 26, (మనం న్యూస్): రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఓటుపై నమ్మకాన్ని కల్పించేందుకే పోలీసులు, బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని లా అండ్ ఆర్డర్ డిసిపి లక్ష్మీనారాయణ, ఆర్డిఓ రాజు అన్నారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. గురువారం జమ్మికుంట పట్టణంలోనీ ప్రధాన వీధుల గుండా పోలీస్ అధికారులు బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలు 2023 లను ప్రశాంతంగా జరిపించే క్రమంలో మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు నియోజకవర్గానికి చేరుకున్నాయని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో చెక్పోస్టులను ఏర్పాటు చేసి పగడ్బందీగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బిఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రాంగంతో మమేకమై విధులు నిర్వహిస్తారని అన్నారు. అన్ని ప్రాంతాలలో వీరిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు చట్టాన్ని ఉల్లంగించడం చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం వంటి చర్యలు చేపట్టే వారికి భయాన్ని కల్పించే దిశగా పోలీసు, బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా గాంధీ చౌరస్తా బస్టాండ్ కరెంట్ ఆఫీస్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజు తహసిల్దార్ రజని ఏసీపీ జీవన్ రెడ్డి సిఐలు బర్పటి రమేష్, బొల్లం రమేష్, కిషోర్, సంతోష్ కుమార్, ఎస్సైలు శ్రీధర్, రాజ్ కుమార్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి రక్షణకు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఎన్నికల సామాగ్రి రక్షణకు జిల్లాలోని స్ట్రాంగ్ రూమ్ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, ఎసిపి తిరుపతిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15 న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లా వ్యాప్తంగా 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు గాను చెన్నూర్ నియోకవర్గానికి 284 బ్యాలెట్ యూనిట్లు, 284 కంట్రోల్ యూనిట్లు, 318 వి.వి. ప్యాట్లు, బెల్లంపల్లి నియోజకవర్గానికి 284 బ్యాలెట్ యూనిట్లు, 284 కంట్రోల్ యూనిట్లు, 318 వి.వి. ప్యాట్లు, మంచిర్యాల నియోజకవర్గానికి 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 402 వి.వి. ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

తిరుమలగిరి, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఈనెల 29,30 తేదిలలో హైదరాబాద్లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్లు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న యువత యొక్క శక్తి సామర్థ్యాలను పాలకులు సద్వినియోగం చేసుకుంటే భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటినా నేటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారతదేశం ఇంకెప్పుడు చోటు సంపాదించుకుంటుందని ఆయన ప్రశ్నించారు. పాలకుల యొక్క అస్తవ్యస్త విధానాల వల్ల యువశక్తిని నిర్వీర్యమైపోయిందని సౌకర్యాలు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోతున్నారని యువతకు నైపుణ్యం ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాన్ని వాడుకుంటే శాస్త్ర సాంకేతిక రంగాలో భారతదేశపు మిన్నగా నిలుస్తుందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతుంటే మాదకద్రవ్యాల నిషేదం చేయలేకపోతున్నారని యదేచ్చగా బార్లు, బెల్ట్ షాపులు గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా యువతకు అందుబాటులో ఉన్నాయని దేశవ్యాప్తంగా మద్యం నిషేదం అమలు చేయాలని కానీ తెలంగాణ లాంటి కొన్ని రాష్ట్రాలలో కేవలం మద్యం మీద వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయని అత్యంత బాదాకరమని అన్నారు. గోడ పత్రికలు విడుదల చేసిన వారిలో మండల అధ్యక్షుడు పయాజ్, తిపిరాల శ్రీకాంత్, ముత్యాల యాకస్వామి, మల్లయ్య, సత్తయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలి

తిరుమలగిరి, అక్టోబర్ 26, (మనం న్యూస్): తుంగతుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి తమ కు ఓటేయక పోతే మీకు ఏరకమైన పథకాలు రానివ్వమని బెదిరిస్తున్నార ని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గం ఇంఛార్జి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి క డియం రామచంద్రయ్య ఆరోపించారు. గురువారం తిరుమలగిరి మండ ల కేంద్రంలోని భాజాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మా ట్లాడుతు తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు అరాచాకా లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల నియమ నిబందనలు పాటించటం లేదని పబ్లిక్ ప్లేస్లలో ప్రచారానికి పోస్టుర్లు అంటించి గోడల మీద రాతలు రాసి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించా రు. ఈవిషయమై స్థానిక అధికారులు చూసి చూడకుండా ఉంటున్నారని ఆరోపించారు. అంతేగాకక స్థానిక అధికారులు కూడా అధికార పార్టీ నా యకులకు వారు ప్రచారానికి వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు లిఖిత పూర్వకం గా ఫిర్యాదు చేసినప్పటికి కూడా పట్టించుకోవటం లేదన్నారు. ఇతర పార్టీ లలో నాసాధారణ కార్యకర్తలు బీఆర్ఎస్లో చేరకపోతే దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని తిరుమలగిరిలోని మామిడిడాల, తాటిపాముల, నందపు రం గ్రామాల్లో ఈవిధమైన అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించా రు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఘనంగా దుర్గాభవాని నిమజ్జనం

నంగునూరు, అక్టోబర్ 26, (మనం న్యూస్): మండల కేంద్రమైన నంగునూరులో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాత అమ్మవారి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించి డిజే మోతలతో, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి ఆభరణాలు, వస్త్రాలు తదితరాలను వేలంపాట నిర్వహించారు. అమ్మవారి ఓడిబియ్యం, గాజులు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోల సతీష్ గౌడ్, మద్దూరు శ్రీనివాస్ గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, సాదుల రాజు, అనంతారం నగేష్, తోట హరీష్, నర్సింలు, శ్రీనివాస్తోపాటు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం గెలవాలని బిజిగిరి షరీఫ్ దర్గాలో టిడిపి నాయకుల ప్రార్థనలు

జమ్మికుంట, అక్టోబర్ 26, (మనం న్యూస్) : అక్రమ కేసుల కారణంగా గత 45 రోజులుగా జైల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు న్యాయం జరగాలని, న్యాయం గెలవాలనే కార్యక్రమంలో భాగంగా టిడిపి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అయిత హరీష్ ఆధ్వర్యంలో గురువారం బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశ చరిత్రలో మచ్చలేని అవినీతి రహిత పాలనను అందించిన చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కుట్ర వెనుక ఎవరెవరి హస్తముందో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా అనేకమందికి ఉద్యోగ కల్పన జరిగిందని, ఈ నేపథ్యంలో ఉద్యోగం పొందిన అనేకమంది ఈ చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి కుట్ర రాజకీయాల వల్ల రాజకీయాల పట్ల యువత నమ్మకం కోల్పోతారని అన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ కరీంనగర్ పార్లమెంట్ స్థాయి అధ్యక్షులు బసాలత్ ఖాన్, నాయకులు వర్దినేని లింగారావు, ప్రతాప రాజు, రామగిరి అంకుష్, శివ కోటేశ్వరరావు, పల్లె మల్లారెడ్డి, ఆడెపు రవీందర్, షడమాకి బిక్షపతి, జూపాక మల్లారెడ్డి ఎంఏ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా రాచపల్లి రమేష్

జమ్మికుంట, అక్టోబర్ 26, (మనం న్యూస్): జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఖిఇ సెల్ చైర్మన్ గా బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి రమేష్ని టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ నాగరిగారి ప్రితం నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్సీ సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడిని జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కసబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఛాంబర్ లో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సదయ్య మాట్లాడుతూ, నూతనంగా నియామకమైన ఎస్సి సెల్ చైర్మన్ రమేష్ మండలంలోని ప్రతి గ్రామం తిరిగి ఎస్సి కాలనీలలోనీ దళితులను చైతన్యా చేసి కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ దళితులకు చేసిన పనులు చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మడిపెల్లి అశోక్, బండి శంకర్, కవ్వంపల్లి శ్రీనివాస్, మోలుగురి రంజిత్, రాచపల్లి కొమురయ్య, కోలుగురి శ్రీనివాస్, మ్యాకమల్ల అశోక్, బోయిని అంకుష్, చెరుకు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

తిమ్మాపూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పొలు రాము, పోలు రమేష్తో పాటు సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్. గౌడ్, మామిడి అనిల్, పోలంపల్లి ఎంపిటిసి సభ్యులు బండారి రమేష్, మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగూరి నరసింహ రెడ్డి, పోలు రాము, పోలు రమేష్, నాగునూరి శ్రీనివాస్తో పాటు పార్టీ శ్రేణులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

- ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



కొండపాక, అక్టోబర్ 26, (మనం న్యూస్) : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులచే విశేష పూజలందుకున్న శ్రీ దుర్గాదేవి ప్రత్యేక అలంకారంతో గురువారం నిమజ్జనానికి బయల్దేరింది. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండువగా శోభాయమానంగా సాగింది. యువకుల కేరింతలు, పూణె బ్యాండ్, కేరళ కవాడియా నృత్యాలతో డిళ్లం బల్లెం మోతలతో, డిజే పాటలతో శోభాయాత్ర ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. అనంతరం చెల్లన్ చెరువులో అమ్మవారిని గంగమ్మ ఓడిలో నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

● కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): జిల్లాలో వానాకాలం వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పత్తి కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి, మొక్కజొన్న, పత్తి కొనుగోలుకు, కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి, మొక్కజొన్న ,పత్తికొనుగోలు కేంద్రాల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ వానాకాలం దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, పీఏసీఎస్ మరికొన్ని మెప్మా ద్వారా ఏర్పాటు చేయడం కోసం ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. తూకం చేసే యంత్రాలు సిద్ధంగా ఉండాలని ధాన్యం సేకరణకు ఎన్ని లక్షల గన్ని బ్యాగులు అవసరం కాగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయం కావున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలను పాటిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా గోడౌన్లలో, రైస్ మిల్లులలోకి తరలింపు సందర్భంలో లారీల ఓనర్లు, హమాలీల వ్యక్తిగత వివరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పత్తి కొనుగోలు విషయంలో కొనుగోలుకు ముందు ఉన్న నిల్వల నివేదికలను తెలియజేయాలని అన్నారు. పత్తి అమ్మదలుచుకున్న రైతులకు మిల్లులకు తీసుకురావాల్సిన పత్రాలను తెలియజేసేందుకు వీలుగా మిల్లులకు బయట వాల్ పోస్టర్స్ తో గానీ, రైతు వేదికలలో సమాచారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, పౌరసరఫరాల మేనేజర్ సంధ్యా మిల్లర్ల యజమానులు, సి.సి.ఐ ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ భాద్యులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కమలనాథులు

ఆర్మూర్ అక్టోబర్ 26, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గం లోని అడవి మామిడిపల్లి, చిన్నపూర్ గ్రామాల్లో ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వందలాది స్వచ్ఛందంగా మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అడవి మమిడిపల్లి అంటే ఆదర్శం అని దేశ సేవలో ఈ గ్రామం నుంచి ఎక్కువగా ఆర్మీకి వెళ్ళతున్నారన్నారు. అలాంటి గ్రామాల్లో ఎమ్మెల్యే ఆగడాలు నడుస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి అవకాశమివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సురేష్ నాయక్, గంగొని సంతోష్, వినోద్, పలెప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు వినయ్ కుమార్ రెడ్డి ప్రచారం

● బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

ఆర్మూర్, అక్టోబర్ 26, (మనం న్యూస్): ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బట్టు నవీన్, నాయకులు దయానంద్, కార్తీక్, సునీల్, సందీప్, సచిన్, జెసిబి మోహన్, లక్ష్మణ్, ఎం.రాజు, దాసరి సతీష్, సుభాష్, సారంగి, సతీష్, ప్రదీప్, కపిల్, సంజీవ్‌లతో పాటు 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వినయ్ కుమార్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వినయ్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

● జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, అక్టోబర్ 26, మనం న్యూస్: కేసీఆర్‌తోనే పట్టణం, ప్ర తి పల్లె బాగుపడుతాయని, కాళేశ్వరం నీటితో చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయని జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రా జేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం వేచరేణి, తాడూరు, చిట్యాలతోపాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారతులత బతుకమ్మలతో ఘన స్వాగతం పలికా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏ దో విధంగా అందుతున్నాయన్నారు. ఎన్నికలు అ యిపోగానే ప్రతి ఇంట్లో ప్రతికుటుంబానికి రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తా మన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్యలక్ష్మి పథకం తో రూ.3 వేలు అందిస్తామని, ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించా లని, అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ నుగుల దుర్గయ్య, రైతు సమన్వయ సమతి అధ్యక్షులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, రైతు సమన్వయ కో ఆర్డినేటర్ తాడెం రంజిత కృష్ణమూ ర్తి, ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం, సర్పంచ్ రామ్మోహన్‌రావు, ఎం పిటిసి సులోచన రవి, మైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు గజరాజు చం దు, రాళ్లబండి చందు, జితేందర్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.

వైఎస్సార్ తెలంగాణ పార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం

హైదరాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ (వైతెపా)కి కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీకి బైనాక్యులర్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్లో వైతెపా విలీనానికి సంబంధించి చర్చలు జరిగినప్పటికీ.. కాంగ్రెస్ వైపు నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని వైతెపా అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు.

శాంతిభద్రతల పరిరక్షణకై ఫ్లాగ్‌మార్చ్

● సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి

నంగునూరు, అక్టోబర్ 26, మనం న్యూస్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకై ప్రత్యేక బలగా ల ద్వారా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సిఐ, రాజ్‌గోపాల్‌పేట ఎ సిఐ మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం బిఎస్ఎఫ్ బలగాలు నంగునూరు మండలంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి సిపి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును స్వతంత్రంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటును వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, (మనం ప్రతినిధి): గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ (స్పెషల్ జడ్జ్ ఎన్‌డిపిఎస్ యాక్ట్) గురువారం ఎం. శ్యాం శ్రీ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం భద్రాచలం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బి మహేష్ తమ సిబ్బందితో 2020 అక్టోబర్ 22 న భద్రాచలం కూనవరం రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా టాటా ఇండిగో కారు నౌ. టి.ఎస్. 05-ఉఉ-8438 కారులో నల్లగొండ జిల్లా, హౌడియా నాయక్ తండకు చెందిన 1)ధారావత్ అరవింద్ 2)దారవత్ కవి 3) దేవరకొండకు చెందిన గానేష్ ఏలియాస్ రాంబాబు 4) చెందిన కుమార్ లు, ధారకొండ నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొని అధిక లాభాలు పంచుకుందామని 43 కేజీలు (నలభై మూడు కేజీలు) దొరుకగా వారు నేరం ఒప్పు కున్నారని, పంచనామా ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌టి. స్వామికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్‌టి. స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో ముగ్గురు సాక్ష్యం సాక్షులను విచారించారుపై. దారావత్ ఆనంద్ కవి ఇద్దరికీ ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన గారగార శిక్ష, ఇద్దరికి, ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు జరిమానా ఇద్దరికి విధిస్తూ తీర్పు చెప్పారు మిగతా ఇద్దరు గణేష్ అలియాస్ రాంబాబు, కుమారు లఆ చూకీ తెలియనందున వారిపై కేసు పెండింగ్‌లో ఉన్నది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.లైజాన్ ఆఫీసర్ ఎం. హరి గోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఏఎస్ఐ గంజి శశిధర్ లు సహకరించారు. మరో గంజాయి కేసులో.. గంజాయి అక్రమ రవాణా కేసులో ఒక్కరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ (స్పెషల్ జడ్జ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్) గురువారం ఎం. శ్యాం శ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బి మహేష్ తమ సిబ్బందితో 2020-ఆగస్టు 09 న భద్రాచలం ఎన్టీఆర్ స్టాట్యూ వద్ద వద్ద వాహన చెకింగ్ చేస్తుండగా టాటా ఇండిగో కారు నేంబర్ ఏ.పి.-09-2789 కారులో మహబూబాబాద్ జిల్లా, కలకత్తా తండాకు చెందిన 1) వాంకుడోత్ బలరాం బాలు 2) విశాఖ జిల్లా చింతపల్లికి చెందిన కొర్ర ధారబాబు 3) ఖమ్మం రాపర్తి నగర్ కు చెందిన ముత్తినేని కిషన్ కుమార్ 4) గూడూరు కు చెందిన వాంకుడోత్ రమేష్ లు, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు హైదరాబాదులో అమ్ముకొని అధిక లాభాలు పంచుకుందామని వంకుడోత్ బలరాం వద్ద 204కేజీల-250 గ్రాముల (2004 కేజీల 250 గ్రాముల గంజాయి ప్యాకెట్లు) కుర్ర ధారబాబు ముత్తినేని కిషన్ కుమార్ల వద్ద 26 (26 కేజీల)కేజీల గంజాయి ప్యాకెట్లుదొరుకగా వారు నేరము ఒప్పు కున్నారని, పంచనామా ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. స్వామికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో ముగ్గురు సాక్ష్యం సాక్షులను విచారించారు. వాంకుడోత్ బలరాంపై నేరొ రుజువు కాగా 12 సంవత్సరముల కఠిన కారక శిక్ష మరియు అతనికి లక్ష రూపాయల జన్మల విధిస్తూ తీర్పు చెప్పారు. కొర్ర ధారబాబు, ముత్తినేని కిషన్ కుమార్‌లపై నేరం రుజువు కాలేదని కేసును కొట్టివేస్తూ వారిని విడుదల చేశారు. గూడూరుకు చెందిన వాంకుడోత్ రమేష్ ఆచూకీ తెలియనందున అతనిపై కేసు పెండింగ్‌లో ఉన్నది.అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.లైజాన్ ఆఫీసర్ ఎం.

హరి గోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం టౌన్ ఏఎ స్ఐ గంజి శశిధర్ లు సహకరించారు.

రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి వచ్చినా.. మునుగోడు టికిట్ నాదే

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

యాదాద్రి, అక్టోబర్ 26, (మనం న్యూస్): యాదాద్రి జిల్లా నారాయణపురం మండలం దామెరలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు, పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చినా.. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నేనే అంటూ పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి పార్టీలోకి రావడం మంచి పరిణామం.. సీపీఎం, సీపీఐ మద్దతుతో భారీ మెజార్టీతో మునుగోడులో నేను గెలవబోతున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర నాయకుడు.. రాష్ట్రంలో ఎక్కడ నుంచి పోటీ చేసినా ఆయన గెలిచే అవకాశాలు ఉన్నాయని పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తనకు చివరి క్షణంలో టికెట్ చేజారింది.. అధిష్టానం సాధారణ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు.. ఆ హామీని నిలబెట్టుకోవాలి అని ఆయన కోరారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దు టికెట్ నాదే, భారీ విజయం నాదే అంటూ చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం నుంచి పోటీ చేయొద్దని కోరినట్లు చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన ఈసారి మునుగోడు నియోజకవర్గం వదిలిపెట్టి రాష్ట్రంలో మరోచోట నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, నారాయణపురం మండలం దామెరలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన చలమల్ల కృష్ణారెడ్డి.. రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నాను అని తెలిపారు. క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తున్నానని కార్యకర్తలు అధైర్య పడొద్దని.. టికెట్ తనకే వస్తుందని చలమల కృష్ణారెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

బిజెపికి ఓడిపోతామన్న భయం పట్టుకుంది

హైదరాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): కేంద్రంలో అధికారం పోతుందన్న భయం బిజెపికి పట్టుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి. హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్లో విహెచ్ మీడియాతో మాట్లాడుతూ ఓడిపోతామన్న భయంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాఠ్య పుస్తకాల్లో ఇండియా పేరు తీసేసి భారత్ అని పెడుతున్నారన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రపంచంలో పేరున్న దేశం ఇండియా అని, ఎన్నికల కోడ్ పేరుతో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సామాన్య మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇలాంటి ఎన్నికలను తాను ఎప్పుడూ చూడలేదన్నారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఎలక్షన్ కమిషన్ను చూడలేదన్నారు. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య త్వరలోనే తెలంగాణలో పర్యటిస్తారని, సిద్ధరామయ్య బిసి డిక్లరేషన్ ప్రకటిస్తారని వి. హనుమంతరావు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, అక్టోబర్ 26, మనం న్యూస్ః కాంగ్రెస్‌పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, మండల కార్యదర్శి గూడెల్లి ఐలయ్య, గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనాల ఐలయ్య సమక్షంలో వారు పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ అవినీతి పాలనతో విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మహంకాళి బాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సయ్య, ముత్తయ్య, మెరుగు కనకయ్య, నర్సయ్య, అనిల్, సతీష్, ప్రవీణ్, సంపత్, నర్సయ్య, లక్ష్మణ్, నర్సయ్య వెంకటేష్ తదితరులు పార్టీలో చేరారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నంగునూరు, అక్టోబర్ 26, మనం న్యూస్ః అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంగునూరు మండలం రాజ్ గోపాల్‌పేట గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు, రాజ్ గోపాల్‌పేట ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొగిల్ల మల్లేశం (48) తన కూతురుకు రెండు సంవ త్సరాల క్రితం పెళ్లి చేయగా సుమారు రూ.6 లక్షల వరకు అప్పులు కావడంతో అప్పులు ఎలా తీర్చేదని దిగాలు చెంది బుధవారం ఇంట్లో గొడవపి సిద్దిపేట వెళ్లిన మల్లేశం గడ్డిమందుతెచ్చుకొని ముండ్రాయి సమీపంలోని నరసింహ స్వామి దేవాలయం వద్ద గడ్డి మందు తాగి పడి ఉన్నాడు. దీన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అతన్ని బుధవారం రాత్రి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమిం చడంతో హైదరాబాలోని గాం ధీ ఆసుపత్రికి తరలించగా చికి త్స పొందుతూ ఉదయం 7ః4 5 గంటలకు మరణించినట్లు తెలిపారు. మృతునికి కుమారు డు, కూతురు ఉన్నారు. మృతు నిభార్య లక్ష్మి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్ ఓటమికి కేటీఆర్, కవితలే కారణం

నిజామాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లాలో బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిజామాబాద్ లోక్ సభ సెగ్మెంట్‌లో 7 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంటాం అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హేమా హేమీలకు ఓటమి తప్పదు.. ఎన్నికల్లో ఓడిపోయిన కవితకు మా గురించి మాట్లాడే అర్హత లేదు అని ధర్మపురి అర్వింద్ అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్కడ పోటీ చేసినా ఓటమి తప్పదు అని ఆయన చెప్పుకొచ్చారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఈసారి బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఓడిపోతారు అంటూ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. అయితే, బీఆర్ఎస్ ఓటమికి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలే కారణం అని ఆయన ధ్వజమెత్తారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సగం మంది ఆ పార్టీలో ఉండరు అని ఆయన ఆరోపించారు. కవితపై ఈడీ విచారణ కొనసాగుతోంది.. ఆధారాలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని కాపాడుతోంది.. కోరుట్లలో పద్మశాలి బంధుకు నా సంపూర్ణ మద్దతు ఇస్తున్నాను అని ఆయన తెలిపారు. కోరుట్లలో 20 శాతం పైగా ఓట్ల మెజారిటీతో గెలుస్తాను అని ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. కవిత నన్ను ఓడించడం కాదు వాళ్ళ కార్యకర్తలే ఆమె ను ఓడించారు.. తెలంగాణలో బీజేపీకి స్పష్టమైన మెజారిటి వస్తుంది.. ఉత్తర తెలంగాణలో స్వీప్ చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, జగిత్యాల కోరుట్ల పద్మశాలిలకు రాజకీయ పార్టీలు టికెట్ కేటాయించక పోవడంతో నేడు నియోజకవర్గం బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఈ బంద్ కు బీజేపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ మద్దతు తెలిపారు. జగిత్యాల అసెంబ్లీ టికెట్ పద్మశాలి అయిన భోగ శ్రావణికి బిజేపి కేటాయించింది.. రేపు నియోజక వర్గ పరిధిలో జరుగనున్న బీజేపీ ర్యాలీని అర్వింద్ రద్దు చేసుకున్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా కేవలం కార్యకర్తల మీటింగ్‌లో ఆయన పాల్గొన్ననున్నారు. పద్మశాలికుల సంఘాలకు నా పుర్తి మద్దతు ఉంటుంది అని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు.

లంక సంచలన విజయం..

డిఫెండింగ్ ఛాంపియన్లకు అస్సాం ట్రైనే గతి

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్లో డిఫెండింగ్ ఛాంపియన్సా బరిలోకి దిగిన ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలు దాదాపు ముగిసినట్టే. ఇదివరకే ఆడిన నాలుగు మ్యాచ్లలో మూడింట ఓడిన ఇంగ్లీష్ జట్టు తాజాగా బెంగళూరు వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్లో కూడా చిత్తుగా ఓడింది. ఈ ఓటమితో ఇంగ్లండ్ సెమీస్ రేసు నుంచి అనధికారికంగా తప్పుకున్నట్టే. బ్యాటింగ్కు అనుకూలించే చిన్నస్వామి పిచ్లో ప్రపంచ స్థాయి బ్యాటర్లు అయిన ఇంగ్లండ్ ఆటగాళ్లు దారుణంగా తడబడి 156 పరుగులకే ఆలౌట్ అయ్యారు. లక్ష్య ఛేదనలో శ్రీలంక.. 25.4 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి టోర్నీలో రెండో విజయాన్ని నమోదుచేసింది. ఇంగ్లండ్కు ఇది ఆడిన ఐదు మ్యాచ్లలో నాలుగో ఓటమి.

స్వల్ప లక్ష్య ఛేదనలో శ్రీలంక ఆదిలోనే తడబడింది. ఓపెనర్ కుశాల్ పెరీరా (4)తో పాటు కెప్టెన్ కుశాల్ మెండిస్ (11)లు త్వరగా నిష్క్రమించారు. ఈ రెండు వికెట్లు డేవిడ్ విల్లేకు దక్కాయి. 23 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన లంకను మరో ఓపెనర్ పతుమ్ నిస్సంక (83 బంతుల్లో 77, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), సదీర సమరవిక్రమ (54 బంతుల్లో 64, 7 ఫోర్లు, 1సిక్సర్) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఇంగ్లండ్ బౌలింగ్ దళాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని మూడో వికెట్కు 122 బంతుల్లో 137 పరుగులు జోడించి ఇంగ్లండ్కు షాకిచ్చారు. నిస్సంకకు వరల్ కప్లో ఇది వరుసగా నాలుగో అర్ధ శతకం. వరల్ కప్లో ఇదివరకే సెంచరీ చేసిన సమర విక్రమకు ఇది రెండో అర్ధ సెంచరీ కావడం విశేషం.

వికెట్ల కోసం ఇంగ్లండ్ బౌలర్లు ప్రయత్నించినా ఛేదించాల్సిన లక్ష్యం మరీ చిన్నదిగా ఉండటంతో వాళ్లకు అవకాశమే లేకుండా పోయింది. రెండు వికెట్లు తీశాక బట్లర్.. లంకను ఒత్తిడిలోకి నెట్టేందుకు బ్యాటర్ల చుట్టూ ఫీల్డర్లను మోహరించినా సమరవిక్రమ, నిస్సంకలు సంయమనంతో ఆడి లంకకు విజయాన్ని అందించారు. మొదట్లో కుదురుకునేదాకా నెమ్మదిగా ఆడిన ఈ జోడీ తర్వాత పుంజుకుంది. అంతకుముందు ఇంగ్లండ్ బ్యాటింగ్లో దారుణంగా తడబడింది. బెన్ స్టోక్స్ (73 బంతుల్లో 43, 6 ఫోర్లు) టాప్ స్కోరర్. బట్లర్, రూట్, మలన్, లివింగ్స్టోన్, మొయిన్ అలీ లు విఫలమయ్యారు.

లంక రికార్డు సేఫ్..

వన్డే వరల్ కప్లో లంకకు ఇంగ్లండ్పై ఇది వరుసగా ఐదో విజయం కావడం గమనార్హం. ఇంగ్లండ్.. చివరిసారిగా 1999 ప్రపంచకప్లో శ్రీలంకపై నెగ్గింది. 2007, 2011, 2015, 2019లలో ఇంగ్లండ్కు షాకులు తప్పలేదు. ఇప్పుడు ఆ రికార్డును శ్రీలంక మరింత మెరుగుపరుచుకుంది.

పాక్, ఇంగ్లండ్ ఔట్..

సెమీ ఫైనల్ చేరే నాలుగు జట్లు ఇవే!

2023లో సగం మ్యాచ్లు చూస్తుండగానే అయిపోయాయి. అభిమానులు ఆశించిన రీతిలో ఈ మెగా టోర్నీ అయితే సాగడం లేదు. వన్సైడ్ మ్యాచ్లతో ప్రపంచకప్ తీవ్ర బోర్ తెప్పిస్తోంది. ఇప్పటికి 25 మ్యాచ్లు పూర్తవ్వగా ఒక్క మ్యాచ్ కూడా 100 ఓవర్ల పాటు జరగలేదు. ఈ 25 మ్యాచ్లో ఒకటి రెండు మినహా.. అన్నీ ఏకపక్షంగానే ముగిసాయి. లీగ్ దశలో ప్రతీ టీమ్ తొమ్మిదేసి మ్యాచ్ లు ఆడాల్సి ఉండగా.. ఇప్పటికే ఐదేసి మ్యాచ్లు ఆడేసాయి. సగం టోర్నీ ముగిసేసరికి పాయింట్స్ టేబుల్లో భారత్ అగ్రస్థానంలో నిలవగా.. సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా టాప్-4లో కొనసాగుతున్నాయి. లీగ్ దశ ముగిసేసరికి టాప్-4లో నిలిచిన జట్లే సెమీఫైనల్కు అర్హత సాధిస్తాయి. ఏదైనా అద్భుతాలు జరిగితే తప్ప దాదాపు ప్రస్తుతం టేబుల్ టాప్లో ఉన్న నాలుగు జట్లు సెమీస్కు వెళ్ళే అవకాశాలే ఎక్కువ... జట్ల వారిగా సెమీఫైనల్ అవకాశాలను పరిశీలిస్తే... ప్రస్తుత టాప్-4 టీమ్స్కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. టీమిండియా: ఆడిన ఐదు మ్యాచ్లో విజయం సాధించిన భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత జోష్ చూస్తూ ఉంటే టీమిండియా ఆడాల్సిన మిగతా మ్యాచ్లో సౌతాఫ్రికాతో మ్యాచ్ తప్ప మిగిలిన మూడూ అవలీలగా గెలుస్తోందనిపిస్తోంది. అదే జరిగితే టేబుల్ టాపర్గా సెమీఫైనల్ వెళ్లనుంది. చివరి 4 మ్యాచ్లో టీమిండియా రెండు గెలిచినా సెమీస్ బెర్త్ ఖరారు అవుతోంది.

సౌతాఫ్రికా: ఈ టోర్నీలో అండర్ డాగ్సా ఎంటర్ అయ్యి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ అద్భుతమైన ఆట తీరుతో దూసుకెళ్తున్న సౌతాఫ్రికా.. టేబుల్లో సెకండ్ ప్లేస్లో ఉంది. ఆడిన ఐదు మ్యాచ్లో నాలుగు సార్లు భారీ స్కోర్ చేసింది. నెదర్లాండ్స్తో మాత్రం అనూహ్య రీతిలో ఓటమిపాలైంది. చివరి నాలుగు మ్యాచ్లో సౌతాఫ్రికాకు రెండు కీలక మ్యాచ్లు ఉన్నాయి.

భారత్, న్యూజిలాండ్ జట్లతో ఓడినా బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లను ఓడించడం సౌతాఫ్రికా పెద్ద కష్టమేమి కాదు. ఈ నాలుగు మ్యాచ్లో ఓడితేనే ఆ జట్టు సెమీస్ రేసు నుంచి తప్పుకుంటుంది.

న్యూజిలాండ్: 5 మ్యాచ్లో నాలుగు గెలిచిన కివీస్.. భారత్ చేతిలో ఓటమిపాలై మూడో స్థానంలో ఉంది. ఆ జట్టు ప్రస్తుత ట్రాక్ రికార్డ్ చూస్తే నాలుగులో రెండు ఖచ్చితంగా గెలిచే అవకాశాలు ఉన్నాయి. సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాతో కీలక మ్యాచ్లు ఆడాల్సి ఉంది. ఆల్రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటుతున్న కివీస్ను ఓడించడం కష్టమే.

ఆస్ట్రేలియా: ఐదు మ్యాచ్లు ఆడిన ఆస్ట్రేలియా మూడు మాత్రమే గెలిచింది. చివరి నాలుగు మ్యాచ్లో ఆ జట్టు న్యూజిలాండ్, ఇంగ్లండ్తో కీలక మ్యాచ్లు ఆడనుంది. ఈ రెండింటిలో ఒకటి గెలిచినా.. బంగ్లా, అఫ్గానిస్థాన్లు ఓడించినా ఆస్ట్రేలియా సెమీస్ బెర్త్ ఖాయమవుతోంది.

పాకిస్థాన్: ఇంకా నాలుగు కీలక మ్యాచ్లు ఉన్నాయి. ఇంగ్లండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లతో దాయదీ టీమ్ ఆడాల్సి ఉంది. ఈ నాలుగింటికి నాలుగు మ్యాచ్లు గెలవడంతో పాటు మెరుగైన రన్రేట్ సాధిస్తేనే ఆ జట్టుకు సెమీస్ బెర్త్ దక్కుతోంది. అఫ్గాన్, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ జట్లు దాదాపు రేసు నుంచి తప్పుకున్నాయి. సంచలన ఫలితాలు నమోదు చేస్తే... అఫ్గాన్కు అవకాశం ఉంటుంది.

నాలుగు మ్యాచ్లో ఒకటి మాత్రమే గెలిచిన డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్.. శ్రీలంకతో కూడా ఓటమి దిశగా సాగుతోంది. ఇంగ్లండ్ కూడా దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే.

2024 మినీ వేలం ముహూర్తం ఫిక్స్.. ఎక్కడ? ఎప్పుడంటే..?

వన్డే ప్రపంచకప్ 2023 ముగిసిన వెంటనే భారత క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సిద్ధమవుతోంది. ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 15-19 మధ్య దుబాయ్ వేదికగా ఐపీఎల్ 2024 మినీ వేలం నిర్వహించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2024 మినీ వేలంతో పాటు గతేడాదే మహిళా క్రికెట్ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) రెండో సీజన్ మినీ వేలాన్ని కూడా నిర్వహించాలని బీసీసీఐ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ముందుగా డబ్ల్యూపీఎల్ మినీ వేలం నిర్వహించి.. ఆ తర్వాత పురుషుల మినీ వేలాన్ని పూర్తి చేయాలని బీసీసీఐ కార్యవర్గం నిర్ణయించినట్లు సమాచారం. డిసెంబర్ 9న డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ మినీ వేలం జరపాలని, డిసెంబర్ 15-19న ఐపీఎల్ 2024 మినీ వేలాన్ని పూర్తి చేయాలని బీసీసీఐ పెద్దలు నిర్ణయించినట్లు బోర్డుకు చెందిన ఓ అధికారి తెలిపారు.

గతేడాది కూడా మినీ వేలాన్ని ఇస్తాంబుల్ (టర్కీ) వేదికగా నిర్వహిస్తారని ప్రచారం జరిగింది. ఇస్తాంబుల్లో బీసీసీఐ ఏర్పాట్లను కూడా పూర్తి చేసిందని వార్తలు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో ఇస్తాంబుల్ను కాదని కేరళలోని కొచ్చి వేదికగా ఐపీఎల్ మినీ వేలాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది ఐపీఎల్ మీడియా హక్కుల వేలం ద్వారా బీసీసీఐ దాదాపు రూ. 48వేల కోట్లు ఆర్జించి రికార్డు సృష్టించింది. అమెరికాలో జరిగే నేషనల్ ఫుట్బాల్ లీగ్ (ఎన్ఎఫ్ఎల్) తర్వాత అత్యధిక సంపన్నమైన లీగ్గా ఐపీఎల్ గుర్తింపు పొందింది. దేశానికి ఒక ఫ్రాంచైజీ లీగ్ ఉన్నా బీసీసీఐకి కాసుల వర్షం కురిపిస్తున్నది మాత్రం ఐపీఎల్ మాత్రమే. ఈ క్రమంలోనే ఐపీఎల్ పరిధిని విశ్వవ్యాప్తం చేయడానికి బీసీసీఐ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ 2024 సీజన్ వేలాన్ని దుబాయ్లో నిర్వహించాలని ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచకప్ నిర్వహణ విషయంలో బిజీగా ఉన్న బీసీసీఐ.. మెగా టోర్నీ తర్వాత ఫ్రాంచైజీలకు పూర్తి వివరాలు వెల్లడించడంతో పాటు వేలం రూల్స్, రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాలను సమర్పించేందుకు చివరి తేదీ లను ప్రకటించనుంది. వన్డే వరల్ కప్ పనుల్లో బిజీగా ఉన్న బీసీసీఐ.. మెగా టోర్నీ ముగిశాక పూర్తివివరాలను ఫ్రాంచైజీలతో పంచుకునే అవకాశమున్నట్టు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

మనం సినిమా
manamcinema

అమలాపాల్కు వెడ్డింగ్ ప్రపోజల్..?

బెజవాడ, లవ్ ఫెయిల్యూర్, నాయక్, ఇద్దరమ్మాయిలతో, జెండాపై కపిరాజు సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అమలాపాల్. మాలీవుడ్ నుంచి టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి.. తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్లో ఉంటుంది అమలాపాల్. మలయాళం, తమిళం, తెలుగు భాషల్లో సినిమాలు చేస్తూ.. ఫుల్ బిజీగా మారిన అమలాపాల్ పర్సనల్ లైఫ్లో మరో కీలక ముందడుగు వేయబోతుందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ విషయమేంటనుకుంటున్నారా..? అమలాపాల్ మరో పెళ్లికి రెడీ అయింది. ఈ భామ పాపులర్ డైరెక్టర్ ఏఎల్ విజయ్ను 2014లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో 2017తో విజయ్ నుంచి విడాకులు తీసుకుంది. అప్పటినుంచి సింగిల్గా ఉన్న అమలాపాల్ కొత్త రిలేషన్షిప్ను షురూ చేసింది. మరి ఇంతకీ అతడు ఎవరనే కదా మీ డౌటు. అమలాపాల్ లాంగ్ టైమ్ బాయ్ఫ్రెండ్ జగత్ దేశాయ్. బర్త్ డే సెలబ్రేషన్స్లో భాగంగా అమలాపాల్కు జగత్ దేశాయ్ వెడ్డింగ్ ప్రపోజల్ పెట్టగా.. ఓ కిస్తో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇంకేంటి త్వరలోనే అమలాపాల్ ఇంట వెడ్డింగ్ బెల్స్ మోగడం ఖాయమైనట్టేనని తాజా అప్డేట్తో క్లారిటీ వచ్చేసింది. వెడ్డింగ్పై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

రవితేజ - గోపీచంద్ మలినేని మాసివ్ ప్రాజెక్ట్ లాంచ్

రీసెంట్గా మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన భారీ చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో మంచి రెస్పాన్స్ని అందుకున్న తాను ఈ చిత్రం తర్వాత మరిన్ని భారీ చిత్రాలు అయితే చేయనున్న సంగతి తెలిసిందే. వాటిలో ఇది వరకే అనౌన్స్ చేసిన క్రేజీ ప్రాజెక్ట్ దర్శకుడు గోపీచంద్ మలినేనితో నాలుగవ సినిమాగా కూడా ఒకటి. మరి ఈ చిత్రం నుంచి నిన్ననే సాలిడ్ అప్డేట్ సినిమా మెయిన్ కాస్ట్ అండ్ క్రూని మేకర్స్ రివీల్ చేశారు. ఇక ఈరోజు అయితే గ్రాండ్గా సినిమాని ముహూర్త కార్యక్రమాలతో లాంఛనంగా ఆరంభించినట్టుగా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ఫస్ట్ క్లాప్ని కొట్టగా.. దిగ్గజ దర్శక నిర్మాతలు కె రాఘవేంద్రరావు మరియు అల్లు అరవింద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక అలాగే కోలీవుడ్ నటుడు సెల్వ రాఘవన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక ఇలా అట్టహాసంగా స్టార్ట్ అయ్యిన ఈ మాసివ్ ప్రాజెక్ట్ షూటింగ్ అయితే అతి త్వరలోనే మొదలు కానుంది అని మైత్రి మూవీ మేకర్స్ కన్ఫర్మ్ చేశారు.

మీడియాను క్షమాపణలు కోరిన యాంకర్ సుమ

యాంకర్ సుమ.. ఈ పేరు తెలియని వారు ఉండరు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సుమ ఎవరు..? అని అడగ్గా టక్కున చెప్పేస్తారు. సుమ కేరళ కుట్టి అయినప్పటికీ తెలుగులో గడగడా మాట్లాడుతూ.. ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంటుంది. ఏ సినిమా ఈవెంట్, షో అయినా వ్యాఖ్యాతగా సుమ ఉండాల్సిందే. కొందరు దర్శక నిర్మాతలు సుమ డేట్స్ కోసం తమ ఈవెంట్సును కూడా పోస్ట్ పోన్ చేసుకుంటుంటారు. అంతటి గుర్తింపు తెచ్చుకున్న సుమ.. తాజాగా మీడియాను క్షమాపణలు కోరింది. పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా తెరకెక్కుతున్న సినిమా 'ఆదికేశవ' . ఈ సినిమాలోని 'లీలమ్మో' పాట విడుదల వేడుకను చిత్ర బృందం హైదాబాద్లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్కు సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మీడియాపై నోరు పారేసుకున్నారు. 'మీడియా వారు స్నాక్స్ను భోజనంలా తింటున్నారు' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓ విలేకరు సీరియస్గా తీసుకున్నారు. మీడియా వారిని అలా అనకుండా ఉండాల్సింది అని సుమ ముందే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో సుమ స్పందిస్తూ.. 'మీడియా వారంతా నాతో చాలాకాలంగా కలిసి ప్రయాణిస్తున్నారు. ఆ చనువుతోనే అలా అన్నాను' అని సమాధానమిచ్చారు. ఆ తర్వాత 'మీరు స్నాక్స్ను స్నాక్సానే తిన్నారు.. ఓకేనా' అంటూ సదరు విలేకరుని కూల్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆతడు మరోసారి అసహనానికి గురయ్యారు. 'ఇదే వద్దనేని. మీ యాంకరింగ్ అందరికీ ఇష్టమే. మాకు కూడా నచ్చుతుంది. అయితే, మీడియా విషయంలో ఇలాంటివి వద్దు' అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. వెంటనే సుమ అక్కడే విలేకరులకు క్షమాపణలు చెప్పారు. ఇప్పుడు తాజాగా ఓ వీడియో రిలీజ్ చేశారు. 'మీడియా మిత్రులందరికీ నమస్కారం. ఈ రోజు నేనొక ఈవెంట్లో చేసిన వ్యాఖ్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టాయని నాకు అర్థమవుతోంది. నిండు మనసుతో క్షమాపణ కోరుతున్నా. మీరెంత కష్టపడి పనిచేస్తారో నాకు తెలుసు. మీరు, నేను కలిసి కొన్నేళ్ల నుంచి ప్రయాణిస్తున్నాం. నన్ను ఓ కుటుంబ సభ్యురాలిగా భావించి క్షమిస్తారని ఆశిస్తున్నా' అని వీడియోలో చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.